






నియోజకవర్గం	బీఆర్ఎస్ అభ్యర్థి
1. జనగామ	పెండింగ్
2. స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ)	కడియం శ్రీహరి
3.పాలకుర్తి	ఎర్రబెల్లి దయాకర్‌రావు
4.వర్ధన్నపేట(ఎస్సీ)	అరూరి రమేశ్
5.వరంగల్ పశ్చిమ	దాస్యం వినయ్‌భాస్కర్
6.వరంగల్ తూర్పు	నన్నపునేని నరేందర్
7.పరకాల	చల్లా ధర్మారెడ్డి
8.భూపాలపల్లి	గండ్రవెంకటరమణారెడ్డి
9.నర్సంపేట	పెద్ది సుదర్శన్‌రెడ్డి
10.మహబూబాబాద్(ఎస్టీ)	బానోతు శంకర్‌నాయక్
11.డోర్నకల్(ఎస్టీ)	డిఎస్ రెడ్యానాయక్
12.ములుగు(ఎస్టీ)	బడే నాగజ్యోతి







బీఆర్ఎస్‌లో ఉత్కంఠకు తెర !

జనగామ మినహా... 11 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను జనగామ మినహా 11 అసెంబ్లీ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను సీఎం కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. ఇందులో సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య స్థానంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేరును ఖరారు చేశారు. ములుగు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పేరును ప్రకటించారు. మిగిలిన 9 నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే అభ్యర్థిత్వాలు దక్కాయి. దీంతో బీఆర్ఎస్ వర్గాల్లో, రాజకీయ వర్గాల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. సీఎం కేసీఆర్ గతంలో సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్లు ఇస్తామని ప్రకటించినా, స్వల్ప మార్పులు మినహా పెద్దగా మార్పులు ఏమి చేయకపోవడం గమనార్హం. జనగామ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్థానంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేరు ఖరారు కానుందని ప్రచారం జరిగినా, చివరి నిమిషంలో జనగామ నియోజకవర్గాన్ని పెండింగ్‌లో పెట్టారు. 'పల్లా' పేరు ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులను సీఎం కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. 12 నియోజకవర్గాల్లో 11 నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు చెందిన వారే కాగా, ఇందులో తొలి జాబితాలోనే 11మంది అభ్యర్థులను ప్రకటించడం గమనార్హం. ఇందులో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మాత్రమే సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య స్థానంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేరును ఖరారు చేశారు. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్థానంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేరును ఖరారు చేసినా, చివరి నిమిషంలో పెండింగ్ పెట్టారు. 11మంది పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో అభ్యర్థులు, పార్టీ శ్రేణులు ప్రచారానికి రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. పలు సందర్భాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బహిరంగ సభల్లోనే పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యే విషయంలో వారి అభ్యర్థిత్వాలకు పరోక్షంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వరంగల్ పశ్చిమలో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, భూపాలపల్లిలో గండ్ర వెంకటరమణారెడ్డి, పరకాలలో చల్లా ధర్మారెడ్డి, వర్ధన్నపేటలో అరూరి రమేష్ పేర్లను బహిరంగంగానే ప్రకటించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి అభ్యర్థిత్వం విషయంలో పోటీ లేదు. వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌ల అభ్యర్థిత్వం విషయంలోనే కొంత సందిగ్ధత చోటు చేసుకున్న విషయం విదితమే. ఎట్టకేలకు వారిద్దరికీ సైతం టికెట్‌లను పార్టీ ఖరారు చేసింది.

> 'స్టేషన్'లో 'కడియం'
> 'తాటికొండ'కు భంగపాటు
> ములుగులో బడే నాగజ్యోతి

'కడియం' ఖరారు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిత్వం విషయంలో అటు సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. గత ఎన్నికల్లో శాసనసభ అభ్యర్థిత్వం కోసం 'కడియం' తీవ్రంగా ప్రయత్నించారు. సీఎం కేసీఆర్ నచ్చచెప్పడంతో 'కడియం', 'తాటికొండ'కు సహకరించారు. అనంతరం గత నాలుగేండ్లుగా ఇద్దరి మధ్య విభేదాలు బహిర్గతమై పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. దీంతో పార్టీ రెండు గ్రూపులుగా తయారైంది. ఈ క్రమంలో 'తాటికొండ'పై వచ్చిన అవినీతి, లైంగిక ఆరోపణలతో పార్టీ అభ్యర్థిత్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈసారి 'తాటికొండ'కు భంగపాటు తప్పదని రాజకీయ పరిశీలకులు చేసిన అంచనా తప్పలేదు. ఎట్టకేలకు 'కడియం'కు బీఆర్ఎస్ అభ్యర్థిత్వం దక్కింది. వేలేరు మండలం సోడాషపల్లిలో జరిగిన బహిరంగసభలో 'కడియం' వరపతి స్పష్టమవడంతో 'కడియం'కు అభ్యర్థిత్వం నిరాకరించడానికి అవకాశం లేకుండా పోయింది.

ఫ్లా.. 'తాటికొండ'

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించి అనూహ్యంగా డిప్యూటీ సిఎం అయ్యారు. 'ఎస్సీ' సామాజిక వర్గానికి చెందిన తాటికొండ రాజయ్య సౌమ్యుడిగా పేరుంది. 'తాటికొండ' వ్యవహారశైలి వల్ల అంతే అనూహ్యంగా డిప్యూటీ సీఎం పదవే కాకుండా ఏకంగా మంత్రి పదవి నుండి సీఎం కేసీఆర్ బర్తరఫ్ చేశారు. ఇది రాష్ట్ర రాజకీయాల్లో పెనుదుమారం సృష్టించింది. ఇంతటి విపత్కర పరిస్థితిలోనూ 'తాటికొండ' సీఎంకు వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోగా, పార్టీకి విధేయతతో వున్నారు. నాటి నుండి నేటి వరకు సీఎం కేసీఆర్ పట్ల అమితమైన విధేయతతో ఆయన పార్టీలో కొనసాగారు. అదే నమ్మకంతో నాకే పార్టీ టికెట్ వస్తుందని ఆశించారు. చివరకు ఆయన స్థానంలో 'కడియం'కు అవకాశం ఇవ్వడాన్ని ఆయన అనుచరవర్గం జీర్ణించుకోలేకపోతుంది. 'తాటికొండ' మీద అవినీతి ఆరోపణలే కాకుండా, లైంగిక వేధింపుల ఆరోపణలతో పలు సందర్భాల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆయన వ్యవహారశైలి చర్చకు దారితీసింది. తాజాగా జానకీపురం సర్పంచ్ నవ్య చేసిన ఆరోపణలు ఆయన్ను పార్టీ టికెట్‌కు దూరం చేశాయని చెప్పకతప్పదు. గతంలో ఎన్ని ఆరోపణలు వచ్చినా పార్టీ 'తాటికొండ'ను పలుమార్లు అప్రమత్తం చేసింది. అయినా నవ్య ఆరోపణలు చేయడం ఆయనకు మైనస్‌గా పరిణమించింది. స్టేషన్‌ఘన్‌పూర్ పార్టీ టికెట్‌ను కడియం శ్రీహరికి ఖరారు చేశాక, మనస్తాపానికి గురైన 'తాటికొండ'ను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీఎం కేసీఆర్‌తో మాట్లాడించినట్లు సమాచారం. ఈ మేరకు సీఎం హామీనిచ్చినట్లు తెలుస్తుంది.

జనగామ అభ్యర్థిత్వం పెండింగ్

జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అభ్యర్థిత్వాన్ని మారుస్తారని ముందు నుండి ప్రచారం జరిగింది. దీంతో ఈ స్థానంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తొలుత ఆశించి క్షేత్రస్థాయిలో సేవా కార్యక్రమాలను ముమ్మరం చేశారు. 'ముత్తిరెడ్డి' సైతం పార్టీ అభ్యర్థిత్వం విషమయంలో తనకు 'పోచంపల్లి'నే పోటీ అని భావించారు. తీరా ఆకస్మికంగా 'పల్లా' వ్యూహాత్మకంగా వేసిన ఎత్తుకు అటు 'ముత్తిరెడ్డి', ఇటు 'పోచంపల్లి' షాక్ అయ్యారు. అనూహ్యంగా 'పల్లా'పేరు దూసుకురావడమే కాకుండా అప్పటి వరకు తనతోపాటు వున్న నేతలంతా 'పల్లా' వద్దకు వెళ్లడాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జీర్ణించుకోలేకపోయారు. హైద్రాబాద్ కేంద్రంగా 'పల్లా' అత్యంత రహస్యంగా తన వ్యూహాన్ని అమలు చేశారు. జనగామ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, జడ్పీ ఛైర్మన్ పాగా సంపత్‌రెడ్డి నాయకత్వంలో అత్యంత పకడ్బందీగా తన వ్యూహాన్ని అమలు చేసి 'ముత్తిరెడ్డి'ని దెబ్బతీశారు. 'పల్లా' పేరు దాదాపు ఖరారైనా, చివరినిమిషంలో పెండింగ్‌లో పెట్టారు. త్వరలోనే 'పల్లా' పేరును ప్రకటిస్తారని బిఆర్ఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

అనూహ్యంగా 'నన్నపనేని', 'బానోతు'


ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌లకు పార్టీ టికెట్ కష్టమేనని ప్రచారం జరిగింది. వరంగల్‌లో మంత్రి కేటీఆర్ బహిరంగసభలోనూ 'నన్నపనేని' అభ్యర్థిత్వానికి గ్రీన్ సిగ్నల్ లభించకపోవడం, మహబూబాబాద్‌లోనూ మంత్రి కేటీఆర్ 'బానోతు'కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో వీరిద్దరి అభ్యర్థిత్వాలపై సందేహాలు వ్యక్తమయ్యాయి. ఎట్టకేలకు సీఎం కేసీఆర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఖరారు చేయడంతో వీరితోపాటు వీరి అనుచరులు ఊపిరిపీల్చుకున్నారు.

అక్టోబర్ 16న వరంగల్‌లో బీఆర్ఎస్ ప్రచార సభ

మ్యానిఫెస్టో విడుదల..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ తొలివిడత జాబితాలోనే 115మంది అభ్యర్థులను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. మెజార్టీగా సిట్టింగ్‌లకే అభ్యర్థిత్వాలను ఖరారు చేశారు. గతంలో ఆయన చేసిన ప్రకటన మేరకే తాజా ప్రకటన వుంది. స్వల్ప మార్పులు మాత్రమే జరిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సిట్టింగుల్లో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మినహా అందరికీ పార్టీ టికెట్‌లు ఖరారయ్యాయి. జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేరును ఖరారు చేసినా, చివరి నిమిషంలో పెండింగ్‌లో పెట్టారు. ఇది కూడా ప్రకటిస్తే జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కూడా ఉద్వాసన పలికినట్టవుతుంది. 'ముత్తిరెడ్డి'పై భూకబ్జా ఆరోపణలు, సొంత కూతురు కూడా భూకబ్జా ఆరోపణలు చేయడం ఆయనకు ఇబ్బందికరంగా పరిణమించి అభ్యర్థిత్వం కోల్పోయే దశకు చేరుకుంది. రాష్ట్రంలో గతంలో మాదిరిగానే అన్ని రాజకీయ పార్టీల కంటే బిఆర్ఎస్ తన అభ్యర్థులను పెద్ద సంఖ్యలో ఖరారు చేసి ప్రకటించి అన్ని పార్టీ కంటే ముందుంది. గతంలోనూ ఇదే తరహా వ్యూహంతో ప్రచారంలో బిఆర్ఎస్ దూసుకుపోయింది. ఇది ఆ పార్టీ గెలుపుకు లాభించింది. అదే వ్యూహంతో మళ్లీ సీఎం కేసీఆర్ ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసి ఎన్నికల నాటికి ప్రతి ఓటరును 5సార్లు కలిసేలా వ్యూహాన్ని రూపొందించారు.



16న భారీ బహిరంగసభ

వరంగల్‌లో అక్టోబర్ 16న భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. గతంలోనూ ముందస్తు ఎన్నికలు వస్తే వరంగల్‌లోనే భారీ బహిరంగసభను నిర్వహించాలని భావించారు. ఉనికిచర్ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో నాడు సభాస్థలిని నిర్ణయించారు. అదేస్థలంలో ఈ బహిరంగసభను నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ సభ ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. గత రెండు నెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలకు ముందస్తు ప్రచార సభలను బిఆర్ఎస్ పార్టీ నిర్వహించింది. అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగానే బహిరంగసభలు నిర్వహిస్తూ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఒకవైపు సీఎం కేసీఆర్, మరోవైపు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తాజాగా సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించడంతో ఇక ప్రచారాన్ని ముమ్మరం చేయడానికి పార్టీ శ్రేణులు రంగంలోకి దిగనున్నాయి. గతంలో మ్యానిఫెస్టోలో పేర్కొనని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని, తాజా ఎన్నికల మ్యానిఫెస్టోతో అసలు సినిమాను కాంగ్రెస్, బిజెపికి చూపుతామని బిఆర్ఎస్ వర్గాలంటున్నాయి. ఏదేమైనా బిఆర్ఎస్ తొలి జంబో జాబితాతో కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల ఖరారులో వేగం పెంచాల్సిన అవసరం ఏర్పడింది. జాప్యం జరిగితే ఇబ్బందులు తప్పవని ఆయా పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో బిఆర్ఎస్ ఇదే వ్యూహాన్ని అనుసరించి లబ్ధి పొందిందని భావించడం వల్లే కాంగ్రెస్ పార్టీ, బిజెపిలు సైతం ఆరు నెలల ముందు పార్టీ అభ్యర్థులను ప్రకటించాలని నిర్ణయించాయి. కాని ఆచరణలో ఇప్పటికీ ఆ పార్టీలు జాబితాను ఖరారు చేయడానికి మరింత సమయం తీసుకునే అవకాశం కనిపిస్తుంది.

పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

బీఆర్ఎస్ నుంచి సీఐటీయులో చేరిన మున్సిపాలిటీ కార్మికులు

నవతెలంగాణ -నర్సంపేట

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో కార్మికులు రెండో విడతగా ఈరోజు 50 మంది కార్మికులు బీఆర్టీయు నుండి సీఐటీయులో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదనిఅన్నారు. కార్మికులకు పంపిణీ చేయాల్సిన సబ్బులు,బట్టలు,నూనె చీపుర్లు, పారలు,తో పాటు పనిచేసే కార్మికులకు కనీసం ఉపయోగించుకునే మౌలిక సదుపాయాలను కూడా కల్పించడంలేదన్నారు. కార్మికులు అనారోగ్యాలకు గురైనప్పుడు కొన్ని సందర్భాలలో కాళ్ల చేతులు విరిగిన సమయంలో తమవంతుకు ఇంకో మనిషిని పెట్టుకునే అవకాశం కల్పించడం లేదన్నారు. కనీసం బంధువులు చనిపోతే కూడా సెలవులు ఇచ్చే పరిస్థితుల్లో లేరని అన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లోనూ పనిచేయాలని, పండుగ వస్తే కూడా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఉదయం 10గంటలు దాటినా అదనంగా పని చేయించడం సరైంది కాదన్నారు. మున్సిపాలిటీలో 150మంది కార్మికులు ఉంటే కొంతమందికి వేతనాలు జమ చేసి మరికొంతమందికి నిలిపి వేసి కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. దీనిని ప్రశ్నించిన కార్మికులను పనిలో నుంచి తొలగించి ఇతర పనులకు పంపించి వేధింపులకు గురిచేస్తున్నారని, అధికారులు ఈ పద్ధతి వీడాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కరించే విధంగా మున్సిపాలిటీ



పాలకవర్గం, అధికారులు చర్యలు తీసుకోకుంటే పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నుండి సీఐటీయులో చేరిన వారిలో మాదాసి కొమరయ్య, దండం ఈశ్వరయ్య, బరిగెల మోహన్,బరిగెల సాంబయ్య, గన్నారపు మల్లయ్య, తొప్పెట్ల సాంబయ్య, మడికొండ యుగేందర్, దామర కమలాకర్, బొచ్చు రాము చిన్న పెళ్లి లలిత, మైసి సురేష్, బోటికి మధు, తడుగుల సూరయ్య, చింత శీను, పుట్ట రాజా, తో పాటు 35 మంది కార్మికులు చేరినట్లు ప్రకటించారు.

కదం తొక్కిన విద్యార్థులు.. దద్దరిల్లిన కలెక్టరేట్ ముట్టడి

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి

నవతెలంగాణ-జనగామ

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థులు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి దద్దరిల్లింది. ఎస్ఫ్ఐ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు విద్యార్థులు కలెక్టర్‌కు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అంతకుముందు జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ నుంచి ఆర్టీసీ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు నినాదాలు చేస్తూ విద్యార్థులు కదం తొక్కి నిరసన ప్రదర్శన నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులతో రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి. అనంతరం కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వ హించారు. వారిని కలెక్టరేట్‌లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీ సులు ముళ్లకంచె ఏర్పాటు చేశారు. ఒక దశలో ఎస్ఎఫ్ఐ నాయ కులకు పోలీసులకు తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సంద ర్భంగా జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్ర మంలో ఆర్ఎల్ మూర్తి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అయినప్పటికీ ప్రభుత్వ రంగ విద్యను కాపాడు కోలేకపోయిందన్నారు. మూడేండ్లుగా రూ. 51,751 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నేటికీ అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, ఎస్ఎంహెచ్ వసతి గృహాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న దుస్థితి నెలకొం దన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను, భర్తీ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచా లని, తొలగించిన స్కావెంజర్‌లను విధుల్లోకి తీసుకోవాలని పెం డింగ్ మధ్యాహ్న భోజన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాలో కొత్త బీసీ,ఎస్సీ,ఎస్టీ ఎస్ఎంహెచ్ హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో అసెంబ్లీ, ప్రగతి భవనం ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హె చ్చరించారు. అనంతరం జిల్లా విద్యాధికారి రాము, ఏవో రవీందర్, ఎస్సీ డెవలప్మెంట్ జిల్లా అధికారి కోరినలియస్‌కు



వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారులు కలెక్టర్ ద్వారా సమస్యలను ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలిపారు. జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం జిల్లా అధ్యక్షుడు సందీప్, జిల్లా నాయకులు పొదల లవ కుమార్, రమేష్, యాకన్న, రంజిత్, కార్తీక్, మోహన్, ఉట్కూరి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అవుతోందని, సమస్యలు పరిష్కరించడం లేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, జిల్లా కార్యదర్శి కేలోతు సాయికుమార్ విమర్శించారు. సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గార్ల మండలంలో ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడ, గంగారం ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. డోర్నకల్ చిన్న గూడూరు కురవి మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. లేదంటే అసెంబ్లీ, ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ సూర్య ప్రకాష్, సింహాద్రి, జిల్లా నాయకురాలు మహేశ్వరీ, రాజేష్, వినయ్, సహస్ర, బిందు, తరుణ్, విష్ణు పాల్గొన్నారు.

ములుగు : ములుగులో ఎస్సీ ఎస్ఎంహెచ్ మంజూరు చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్



కార్యాలయం ముట్టడించారు. ఈ క్రమంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాట జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ గత నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థలలో జీప్ జాత ద్వారా సర్వే చేయగా అనేక సమస్యలు వెలుగులోకొచ్చాయని, వెంటనే వాటిని పరిష్కరించాలని కోరారు. అటెండర్స్, వాచ్‌మెన్ పోస్టులు భర్తీ చేయకపోవ డంతో విద్యార్థులే ఆయా పనులు చేసుకుంటున్నారని వాపో యారు. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ , యూనిఫామ్‌లు మంజూరు కాలేదని అన్నారు. ప్రస్తుతం ములుగు, భూపాలపల్లి జిల్లా ఐటీడీఓ అవినీతిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని అన్నారు. వరదల వల్ల పూర్తిగా దెబ్బతిన్న ప్రాజెక్ట్ నగర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు నష్టపరిహారం రూ.30 లక్షలు ఇవ్వా లని, కొండాయి ఉన్నత పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని, ఐటీడీఏ పరిధి ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం నిర్మించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు ఎస్ఎంహెచ్ హాస్టల్, ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు. నూగురు వెంకటాపురం మండల కేం ద్రంలో జూనియర్ కళాశాల, ఏటూరునాగారం మండల కేంద్రంలో జనరల్ ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అం దించారు. జిల్లా అధ్యక్షుడు గుగులోతు రమేష్, కమిటీ నాయకులు రవితేజ, స్వామి, శివ, బైరేష్, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : విద్యా రంగ సమస్యలను పరిష్కరిం చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహిం చారు. గత నెల నుండి జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర నిర్వహించామన్నారు. ఈ యాత్రలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో తాగునీరు, ఘనపూర్ మండల కేం ద్రంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో సక్రమంగా భోజనం పెట్ట డం లేదని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మన ఊరు మనబడి ప్రణాళికలో అన్ని ప్రభుత్వ పాఠశాలను చేర్చి అభివృద్ధి చేయాలన్నారు. నూతనంగా ఏర్పడ్డ మండ లాల్లో పర్మినెంట్ అధికారులను నియమిం చాలన్నారు. భూపాలపల్లి జిల్లా ఐటీడీఓ అవినీతిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ బిసి విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయాల న్నారు. రేగొండ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, మహాదేవపూర్ మండల కేంద్రంలో హాస్టల్, కాటారం మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ బాయ్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈఓ లను భర్తీ చేయాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా కమిటీ సభ్యులు జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్, తరుణ్, సాగర్, కార్తీక్, నరేష్ ,కోటేష్, అభిరామ్, లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సుబేదారి : ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిశ్రీన్ సుల్తానా, మంద శ్రీకాంత్ మాట్లాడారు. విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. హనుమకొండ జిల్లా రెండో ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతున్నప్పటికీ విద్యార్థులకు ఎలాంటి రక్షణ కల్పించట్లేదని అన్నారు. జిల్లాలో కొత్త బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయాలన్నారు. లే దంటే అసెంబ్లీ, ప్రగతి భవన్






ముట్టడికి పిలుపునిస్తామని తెలి పారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్ బొచ్చు కళ్యాణ్, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శులు సూరం అనూష, హాథిరాం, సాయి కష్ణ, పరకాల మండల కార్యదర్శి ప్రశాంత్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కమిటీ సభ్యులు మయూరి, వరుణ్, తేజ పాల్గొన్నారు.

వరంగల్ : అదాలత్ సర్కిల్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని

చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన

నవతెలంగాణ - ములుగు

సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 7 రోజు సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు మంజుల మాట్లాడుతూ 20 ఏండ్లుగా ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల అందరిని యధావిధిగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 2014 ముందు రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ నాడు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం ఆంధ్ర నాయకులు తెచ్చిన విధానాలని, వాటిని18 అడుగుల లోతులో పూడ్చి పెడతానని ప్రగల్భాలు పలికి నేడు ఏఎన్ఎంలను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుమల, నర్సమ్మ, ఉషా, సమ్మమ్మ, రమ, భాగ్య, సులోచన శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రెండవ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 6వ రోజు సోమవారం బోనాలతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. రెగ్యులర్ చేయాలని తమకున్న సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. రెండవ ఏఎన్ఎంలు ఏ కృష్ణవేణి,శ్యామల,పద్మ చంద్రకళ, సుమలత, స్వప్న, మహేశ్వరి, సరళ, సంధ్యశోభ లత, జ్యోతి, వెంకటమ్మా,భారతి,రాధ, సంధ్యారాణి,వరలక్ష్మి, రజిత, స్వాతి , శ్వేత ఆగమ్మ,రమాదేవి, సాధన, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఇల్లందు క్లబ్ హౌజ్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రజల నుండి 12 అర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.

'ఓటర్ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెల్లో 18 సంవత్సరాలు దాటిన యువత ఓటర్ నమోదుపై బీఎల్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. సోమవారం తాడిచెర్లలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని 22 పోలింగ్ స్టేషన్ల బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. బూత్ లెవల్ అధికారులు పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాను ప్రచురించాలని సూచించారు. 1.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 26,27 తేదీలు, సెప్టెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ యువ ఓటరోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అన్ని కేంద్రాల్లోని బీఎల్ఓలు అందుబాటులో ఉంటూ నూతన ఓటర్లను నమోదు, సవరణ కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఇప్పటికి మొత్తం 20,425 ఓటర్లు ఉండగా ఇందులో స్త్రీలు 10,252, పురుషులు 10,173 ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ఓటును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రతి పౌరుడు ఓటును స్వేచ్ఛాయుత వాతావరణంలో స్వతంత్రంగా వినియోగించుకోవాలని తహసీల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. సోమవారం మండలంలో ఓటు ప్రచార వాహనం ద్వారా ఓటు వినియోగంపై పౌరులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానీకానికి అవసరమైన అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఓటు ప్రచార వాహనం మండలంలో ఆరు రోజులపాటు పనిచేస్తుందని అన్నారు. ఈ నెల 21న మచ్చాపూర్, చల్వాయి, బుస్సాపూర్, 22న సోమలగడ్డ కోటగడ్డ గోవిందరావుపేట, 23న రంగాపూర్, రాఘవపట్నం, ముత్తాపూర్ మట్ల గూడెం 24న పసర నాగారం, రాంపూర్ పాత నగరం, నేతాజీ నగర్, 25న గాంధీనగర్ ముద్దుల గూడెం, పాపయ్యపల్లి, కర్లపల్లి లక్ష్మీపురం, 26న దుంపలగూడెం రంగాపూర్ రాంనగర్ బాలాజీ నగర్ గ్రామాల్లో ఓటు వినియోగంపై పౌరులకు అవగాహన పెంచేందుకు ప్రచార రథం పనిచేస్తుందని అన్నారు. ఆర్ఐ సుధాకర్ పలువురు అసిస్టెంట్లు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



'ఉపాధి' సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ - కాటారం

కాటారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అమలుపై సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీపీ పంతకాని సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. ఉపాధి హామీ కింద 2021 నుండి 2023 వరకు ఖర్చుపెట్టిన రూ.8కోట్ల86లక్షలపై ప్రజావేదికను నిర్వహించారు. మండల పరిధి 24 గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులు వివరాలు వెల్లడించారు. మండలంలోని గ్రామాలలో డీఆర్పీలు, ఎస్ఆర్పీలు, వీఎస్‌లు పనులను తనిఖీ చేశారు. పనుల్లో అవకతవకలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ అవినాష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో చేపట్టిన పనుల్లో అవకతవకలను పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలు పనుల్లో తేడాలు కనిపించడంతో అధికారాలు దృష్టికి తీసుకెళ్లగా సవరించుకోవాలని ఆదేశించారు. డీవీసీ రుబీనా, అబుడ్స్ మెన్ శ్రీనివాస్, ఎస్టిఎం అంజయ్య గౌడ్, ఎస్ఆర్పి మహేందర్, ఎంపీడీవోలు పెద్ది ఆంజనేయులు, శంకర్ నాయక్, ఎంపీఓ ఉపేంద్రయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నూతన తాసిల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ -మహాముత్తారం



మహాముత్తారం మండల నూతన తాసిల్దార్ శ్రీనివాస్‌ను రెవెన్యూ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు మండలంలో డిప్యూటీ తాసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను ప్రమోషన్‌పై మహాముత్తారానికి బదిలీ చేయగా ఆయన విధుల్లో చేరారు. సిబ్బంది ఆయనను కలిసి సన్మానించారు.

ఎమ్మెల్యే గండ్రకే బీఆర్ఎస్ టికెట్..

కృతజ్ఞతలు తెలిపిన రమణారెడ్డి దంపతులు

నవతెలంగాణ-భూపాలపల్లి

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని టిఆర్ఎస్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. కొన్ని నెలలుగా భూపాలపల్లి టికెట్ పై ఉత్కంఠ నెలకొంది. మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదనా చారి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరుల్లో ఉన్న ఉత్కంఠకు తెరపడింది. సోమవారం తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ జాబితా విడుదలలో రమణారెడ్డి పేరు ప్రకటించారు.ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు, మంత్రులు సత్య రాథోడ్, ఎర్రబెల్లి



దయాకర్‌రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ స్పీకర్‌ను కలిసిన గండ్ర దంపతులు

హైదరాబాద్ కుందన్‌భాగ్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో సోమవారం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ శ్రీ మధుసూదన చారిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర హైదరాబాద్ లోని డాక్టర్ వైఎస్సార్ భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్‌గా సుధాకర్‌రావు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మహెూత్సవ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన గండ్ర దంపతులు

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఎమ్మెల్యే గండ్ర దంపతులు సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట ఎంపీపీ మెతుకు తిరుపతి, మాజీ ఎంపీపీ రఘుపతి రావు, సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు పున్నమ్ రవి, జడ్పీటీసీలు పులి తిరుపతి రెడ్డి,జోరుక సదయ్య, గౌరి సాగర్, పీఏసీఎస్ చైర్మన్లు విజ్ఞన్ రావు, కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలకపాత్ర

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సెక్టార్ అధికారులకు ఎస్పీ గౌస్ ఆలంతో కలసి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా సెక్టార్ అధికారుల్ని నియమించి వారికి శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. సెక్టార్ అధికారులు రిటర్నింగ్ అధికారులకు కేటాయిస్తారని అన్నారు. ఒక్కో రిటర్నింగ్ అధికారి కింద 20 నుండి 30 సెక్టార్లు ఉంటాయని, ఒక్కో సెక్టార్ అధికారికి 10 నుండి 20 పో



లింగ్ కేంద్రాల పరిధి ఉంటుందని అన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్ట్రీరియల్ అధికారాలు ఇస్తారన్నారు. సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు వారి పరిధి పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని అన్నారు. వసతులు, రూట్ మ్యాప్ వసతులు, ఓటర్లకు అనుకూలతలు పరిశీలించాలని అన్నారు. ఎన్నికలకు ఎలక్టోరల్, ఈవీఎం, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికలు కొత్తగానే చూడాలని, ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ పై సెక్టార్ అధికారులకు, సెక్టార్ పోలీస్ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ అశోక్ కుమార్, ఏఎస్పీ సంకీర్త్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్, ఆర్డీఓ కే సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్లు విజయ భాస్కర్, రాజ్‌కుమార్, రమాదేవి, సలీం, సంధ్యారాణి, వీరాస్వామి, సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వినతులపై అధికారులు దృష్టి పెట్టాలి

ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణబి ఏటూరు నాగారం ఐటిడిఏ

గిరిజనులు సమర్పిస్తున్న వినతిపత్రాలపై దృష్టి పెట్టి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన దర్బార్‌లో 24 దరఖాస్తులను స్వీకరించారు. కొత్తగూడ మండలంలోని మాడగూడ పంచాయతీలోఅటవీ హక్కు పత్రాలు ఇప్పించాలని రైతులు నర్సయ్య, చందర్‌రావులు వేడుకున్నారు. మంగపేట మండలం మల్లూరుకు చెందిన సుంకరి రాము తన తల్లి ఇటీవల మరణించారని, ఆమెపై ఉన్న ఆర్ఓఎఫ్ఆర్ పట్టా తనపేరు మీదకు మార్చాలని వేడుకున్నారు. కొత్తగూడ మండలం మైలారం గ్రామానికి చెందిన భాను పూర్ణిమ తనకు ఏదైనా ఉపాధి కల్పించాలన్నారు. మహాముత్తారం కనుకనూరుకు చెందిన యానాక లక్ష్మయ్య తన కుమార్తెకు గురుకులం పాఠశాలలో 5వ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని విన్నవించారు. ఏటూరునాగారానికి చెందిన పులిచేరి సుమలత తనకు నైట్ వాచ్‌మెన్, ఏదైనా ఉపాధి కల్పించాలని వేడుకున్నారు. ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పీఈటీ ఉద్యోగాలు ఇప్పించాలని స్వరూప, వసంత, తేజ వాణి కోరారు. మంగపేటకు చెందిన కబ్బాక శ్రావణ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన భూములకు పహాణీలు ఇప్పించాలని విన్నవించారు. ఏటూరునాగారానికి చెందిన ఈసం రాజు చిన్నబోయినపల్లిలోని 98 సర్వేలో ఉన్న భూములను అటవీశాఖ, రెవెన్యూ జాయింట్ సర్వే చేయించాలన్నారు. ఏటూరునాగారం మండలం కోయగూడ ఎల్లాపురం సర్పంచ్ గారరమాదేవి రాంనగర్ గ్రామంలో నూతనంగా అంగన్‌వాడీకి కేంద్రానికి నూతన భవనం మంజూరు చేయాలని కోరారు. ఏటూరునాగారం ఐటీఐ వెనుకాల ఉన్న కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని కానీలని వాసులు పలక గంగా, మహాలక్ష్మి, మమత, నాగమణి కోరారు. మంగపేటకు చెందిన కోరం వెంకటరమణ తనకు కిరాణం షాపు ఏర్పాటు చేసుకునేందుకు రుణం మంజూరు చేయాలని వేడుకున్నారు. అర్హులైన వారికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇప్పించాలని తుడుందెబ్బ నాయకుడు ఎట్టి ప్రకాష్ కోరారు. సీఆర్టీలను వారి సొంత జిల్లాకు బదిలీ చేయాలని తుడుందెబ్బ నాయకుడు పులిశె బాలకష్ణ పీఓకు విన్నవించారు. ఏటూరునాగారానికి చెందిన చింత పద్మ ఆశ్రమ హైస్కూల్‌లో ఏఎన్ఎం పోస్టు ఇప్పించాలని కోరారు. ఏపీఓ వసంతరావు, డీడీ పోచం, ఎస్‌డీసీ డీఎస్ వెంకన్న, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఈఈ హేమలత, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, ఏడీఏ శ్రీధర్, ఎస్ఓ రాజ్‌కుమార్, సీడీపీఓ హేమలత, ఫారెస్టు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలోని భూపాలపల్లి నియోజకవర్గంలో పాటు మంత్రి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎస్టి డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ పోరిక సమ్మయ్యనాయక్ అధ్యక్షతన మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన ఎస్టి డిపార్ట్‌మెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎస్టీ సామాజిక వర్గంను చైతన్యపరిచి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తిస్థాయి కమిటీలు నిర్మించుకొని పార్టీ బలోపేతానికి పాటుపడాలని అన్నారు. ఎస్టి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా లకావత్ సవేందర్‌కు ప్రకాష్ రెడ్డి, పోరిక సమ్మయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ వివిధ మండల అధ్యక్షులు, ఎస్ టి వి భాగానికి సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివద్ధికి తోడ్పడాలి : డీఈఓ రాంకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని డీఈఓ ఎన్ రాంకుమార్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రస్తుత విద్యా పరిస్థితిని దష్టిలో పెట్టుకొని 2023-24 విద్యా సంవత్సరం నుండి ఆయా తరగతులకు చెందిన సామర్థ్యాలు అభ్యసన ఫలితాలు సాధన కోసం అందుకు అవసరమైన కనీస స్థాయి సామర్థ్యాల సాధనతో ప్రారంభించాలన్నారు. ఉన్నతి శిక్షణ కార్యక్రమంలోని అంశా లను పాఠశాల స్థాయిలో అమలు పరచాలన్నారు. ఉన్నతి కార్యక్రమం 6 నుండి 9వ తరగతి వరకు ఉంటుందని పదవ తరగతి వారికి లక్ష్య అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అమలు పరచాలని సూచించారు. క్వాలిటీ కోఆర్డినేటర్ కాయిత లక్ష్మణ్ మాట్లాడుతూ... ఉన్నతి కార్యక్రమం లక్ష్యాలను ఉద్దేశాలను వివరించారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడేలా ఈ కార్యక్రమం రూపొందించిందన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో అమలు పరచాలని అన్నారు. ఈ శిక్షణ రిసోర్స్ పర్సన్‌లుగా రాజ మల్లయ్య, సారంగపాణి, రఘు కుమార్, సునీల్ వ్యవహరించారు. భూపాలపల్లి, మహాదేవపూర్, మహాముత్తారం, కాటారం, మల్హర్‌రావు, పలిమెల మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యస ఫలితాలు సాధించడానికి 'ఉన్నతి'

నవతెలంగాణ- ములుగు



ఉన్నత పాఠశాలస్థాయిలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులలో అభ్యసన ఫలితాలు సాధించడానికి ఉన్నతి కార్యక్రమం ప్రారంభించినట్టు జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ ప్రారంభం అనంతరం ఆయన మాట్లాడారు. మిగతా 525 మంది ఉపాధ్యాయులకు మూడు స్పెల్ లో ఈనెల 24 నుండి విషయాల వారీగా శిక్షణనిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం ఉపాధ్యాయులు వారి తరగతి కి చెందిన విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని అన్నారు. ప్రారంభ పరీక్ష ద్వారా విద్యార్థుల స్థాయిని గుర్తించి బోధనా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. పాఠశాల స్థాయిలో ఉన్న గ్రంథాలయం , ప్రయోగశాల, కంప్యూటర్ లాబ్, సంపూర్ణంగా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమము లో డీసీఈబీ సెక్రెటరీ విజయమ్మ, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్‌లు రాజు,సాంబయ్య, రమాదేవి ప్రధానోపాధ్యాయులు రాజేశ్, దివాకర్, సాంబయ్య రమేశ్ రవి, కేశవ రావు, శ్రీనివాస్, సూర్యనారాయణ, స్వరూప్ సింగ్, బాబూరావు, రిసోర్స్ పర్సన్ లు మధుసూధన్, సతీశ్, శ్రీనివాస్ చారి తదితరుల పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అశ్రద్ధ చేస్తే చర్యలు : డీపీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పవని డీపీఓ ఆశాలత పంచాయతీ కార్యదర్శులను, సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అధ్యక్షతన ఎంపీడీఓ నరసింహమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పల్లెల్లో పారిశుధ్యం పక్కందీగా చేపట్టాలని ఆదేశించారు.లబ్ధిదారుల నుంచి స్వీకరించిన గృహలక్ష్మీ దరఖాస్తులు ఈనెల 24లోపు ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలు,వరదల్లో నిర్వహించిన పనులు, దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసిన సందర్భంగా డీపీఓకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం చేతులమీదుగా ప్రత్యేక అవార్డు అందుకున్నందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వళ్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, ఎంపీఓ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే విద్యారంగ సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం పీఆర్టీయూతోనే సాధ్యమని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షప్రధాన కార్యదర్శి పోలునాగరాజు, గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే నూతన హెల్త్ స్కీం మార్గదర్శకాల రూపకల్పన తుది దశకు చేరుకుందని తెలిపారు. తొందరలోనే సిఎం కెసిఆర్ ఆమోదంతో,ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటుగా,మోడల్ స్కూల్, కెజిబివి అన్ని గురుకుల ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డ్‌లు మంజూరు అవుతాయన్నారు.పెండింగ్ బిల్లులు చెల్లింపులు, ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు, తదితర సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లేదంటే ఉద్యమకార్యచరణ చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, క్రిష్టారెడ్డి, సదానందం,రవీందర్, సాంబయ్య,శ్రీనివాస్, కుమారస్వామి, చంద్రయ్య, రాము తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



త్రీఫేస్ కరెంట్ లేక...

మంచినీటి కోసం కష్టాలు

నవతెలంగాణ-గణపురం

మంచినీటి కోసం నగరంపల్లి గ్రామస్తులు తల్లడిల్లుతున్నారు. త్రీఫేస్ కరెంటు రాకపోవడంతో బోర్లు పనిచేయక మంచినీరు రాక చెరువు లు బావులు నుండి మంచినీటిని తెచ్చుకుంటున్నారు. మరికొందరు గణపురం నుండి మినరల్ వాటర్ ను తెచ్చుకొని వాడుకుంటున్నారు. వేసవిలో మంచినీటి కష్టాలు ఏర్పడతాయి.. ఎడ్ల బండ్లతో మంచినీటిని తెచ్చుకుంటున్న సంఘటనలు చూసాం. కానీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా వర్షాకాలంలోనూ ఎడ్ల బండ్లతో నీటిని తెచ్చుకుంటున్న సంఘటన నగరంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... రెండు రోజుల క్రితం భారీ వర్షం కురియడంతో గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న బోర్లు బయటి బోర్లు పనిచేయకపోవడంతో ఆ గ్రామస్తులకు నీటి కష్టాలు తలెత్తాయి. తాగడానికి, తదితర అవసరాలకు నీళ్లు లేకపోవడంతో ఎడ్ల బండి కట్టుకొని చెరువు లు బావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. మరికొందరు గణపురం చేరుకొని మినరల్ వాటర్ తీసుకెళ్తున్నారు. ఆ గ్రామంలో ప్రస్తుతం సింగల్ ఫేస్ కరెంట్ మాత్రమే ఉందని, విద్యుత్ ఏఈకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా కరెంటు అధికారులు స్పందించి త్రీఫేస్ కరెంట్ ఇచ్చి గ్రామంలో నీటి కొరత తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

కేటీపీపిలో అమరుల సంస్మరణ సభ

నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో సోమవారం విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభను జరుపుకున్నారు. సిఈ సిద్దయ్య హాజరై విద్యుత్ పెను ప్రమాదంలో తుది శ్వాస వరకు శ్రీశైలం పవర్ ప్రాజెక్టును రక్షించాలనే ధృఢ సంకల్పంతో పోరాడి అమరులైన శ్రీశైలం జలవిద్యుత్ ఉద్యోగులకు జ్యోతి వెలిగించి పూలతో ఘన నివాళులు అర్పించారు. కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు లోని సర్వీస్ భవనం ముందు తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరుల ఫొటో ఏర్పాటు చేసి ఉద్యోగులు, కార్మికులు కలిసి నివాళులర్పించారు. ఆల్ సూపరింటెండెంట్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, ఇంజనీర్స్ అసోసియేషన్ కేటీపీపీ బ్రాంచ్ అధ్యక్షులు మాకుల సంతోష్, నాయకులు పుట్ట తిరుపతి, చీకటి నరేష్, ఆర్, కిషన్, చందన్ సింగ్, కె. రవి, సంతోష్, నర్సయ్య, రాజు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లా పరిషత్ హై స్కూల్ 10తరగతి విద్యార్థులకు బయోస్టార్ కంపెనీ వారు చిట్యాల డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో రూ. 25వేల స్కాలర్షిప్ అందజేశారు సోమవారం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం డిస్ట్రిబ్యూటర్ పువ్వాటి హరికష్ణ, బయో స్టార్ట్ కంపెనీ మేనేజర్ లక్ష్మణ్ పిట్ట, డిపార్ట్మెంట్ ఆఫీసర్ రాకేష్ పూర్ణచందర్ కలిసి ప్రోత్సాహక బహుమతులుగా నగదు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. మండల జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే మరిన్ని ప్రోత్సాహ బహుమతులు అందజేస్తామని అన్నారు. అనంతరం హెచ్‌ఎం రఘుపతి బయోస్టార్ కంపెనీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువులు వితరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రాజెక్టునగర్ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిప్యూటీ వార్డెన్ కల్తీ సాంబయ్య సోమవారం రూ.600 విలువ చేసే ఆట వస్తువులను అందించారు. విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం పొందేందుకు ఈ క్రీడా సామాగ్రి దోహదపడుతుందని సాంబయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీజీహెచ్‌ఎం పుల్సమ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, దారం యకమ్మ, చింత లక్ష్మి, రేగ వెంకటలక్ష్మి, పోలెబాయిన కవిత, పోరిక జయరామ్, పోరిక రామ్‌కుమార్, సిఆర్‌టిఎస్ పల్సం వేణు, భూక్యా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వాడగూడెంలో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి వాడగూడెం గ్రామంలో వైద్యాధికారి చిన్నపాక యమున ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జ్వరాలపై సర్వే నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. జ్వరం భారిన పడి అనారోగ్యంగా ఉన్న వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు వైద్యాధికారి యమున తెలిపారు. పీహెచ్ఎన్ శైలజ, స్థానిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బేటీ బచావో.. బేటీ పడావో పథకంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని కొత్తపెల్లి గ్రామపంచాయతీ పరిధి సుందర్‌రాజ్‌పేట గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం బేటీ బచావో బేటీ పడావో పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మిషన్ శక్తి (డిహెచ్ఈడబ్ల్యు) జెండర్ స్పెషలిస్ట్ జి అనూష పాల్గొని మాట్లాడారు. బాలికల లింగ నిష్పత్తిలో క్షీణతను నిరోధించడం , మహిళ సాధికారతను, బాలికల విద్య సంక్షేమం కోసం ప్రోత్సహించడం కోసం ఈ పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, వరకట్న బాధితులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 181, 100, 1098 టోల్‌ఫ్రీ, హెల్ప్‌లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ బీ మమత, సూపర్వైజర్ అరుణ, జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు ఇందిరా రేఖ, ఆర్ శ్రీనివాస్, పి తిరుమల దేవి, సనత్ కుమార్, భాస్కర్, ఆశ వర్కర్లు సుజాత, అంగన్వాడి టీచర్స్ శ్రీలత, రేణుక, సులోచన తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

హైదరాబాద్ ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థులను సోమవారం ప్రకటించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా మూడవసారి బీఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి

రాజకీయ.. ఉద్యమ నాయకుడిగా 'పెద్ది'కి ప్రత్యేక ప్రస్థానం



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అసెంబ్లీ స్థానం నుంచి మూడోసారి బరిలో దిగుతున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమవారం విడుదల చేసిన అసెంబ్లీస్థానాల అభ్యర్థుల్లో నర్సంపేట నుంచి తిరిగి అవకాశం దక్కించుకున్నారు. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన సుదర్శన్ రెడ్డి తన ఐదేండ్ల పదవీకాలంలో నర్సంపేట ను అభివద్ధి పథంలో తీసుకెళ్లడంలో సఫలీకృతుడయ్యాడనే చెప్పాలి. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేక పైలెట్ ప్రాజెక్టులు, సాగునీటి రంగ ప్రాజెక్టులను తీసుకొచ్చి సంక్షేమాభివద్ధిలో ముందు వరసలో తీసుకెళ్లిన పేరును అనతీలోనే సంపాదించాడు. ఎమ్మెల్యేగా రెండోసారి బరిలో దిగి విజయాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధపడుతున్నారు. కాగా కాంగ్రెస్ నుంచి మొదలైన పెద్ది రాజకీయ ప్రస్థానం 2001 టీఆర్ఎస్ లో చేరి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక నాయకత్వం పోషించి ఉమ్మడి వరంగల్‌లో ప్రత్యేకతను చాటుకున్నారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున నర్సంపేట శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తెలంగాణ పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్‌గా ఎన్నికయ్యాడు.

జననం..

సుదర్శన్ రెడ్డి 1974, ఆగస్టు 6న రాజిరెడ్డి, అమతమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం, వరంగల్ గ్రామీణ జిల్లా, నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి గ్రామంలో జన్మించాడు. 1991లో వరంగల్ లోని మహబూబియా పంజాథన్ కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు.

వ్యక్తిగత జీవితం

సుదర్శన్ రెడ్డికి స్వప్నతో వివాహం అయింది. వీరికి కుమారుడు నిధర్షన్ రెడ్డి, కుమార్తె ధర్మిష్ఠ రెడ్డి ఉన్నారు.

రాజకీయ విశేషాలు

నల్లబెల్లి మండల యూత్ అధ్యక్షుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగుతూ అనంతరం కేసీఆర్ 2001లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి చేశారు. రైతు నాగలి గుర్తుపై నల్లబెల్లి మండల జెడ్పీటీసీగా గెలుపొంది జెడ్పీ ఫ్లోర్ లీడర్ గా కొనసాగారు. 2004 డిసెంబర్ లో బీఆర్ఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా, 2005 చివరిలో రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా కొనసాగాడు. తదనంతరం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా ఎనిమిది సంవత్సరాలు టీఆర్ఎస్ కు వరంగల్ జిల్లా ఉద్యమానికి సారథ్యం వహించాడు. తర్వాత 2006 నుండి 2014 వరకు జిల్లా అధ్యక్షులుగా, పొలిటికల్ బ్యూరో సభ్యునిగా (పొలిటికల్ బ్యూరో ప్రారంభం నుండి రద్దయ్యే వరకు) పనిచేస్తూ. కేసిఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా, ఉద్యమ నేతగా అనతి కాలంలోనే రాష్ట్రస్థాయిలో రాజకీయ గుర్తింపును తెచ్చుకున్నాడు. పెద్దినేతృత్వంలో నిర్వహించిన 'మహాగర్జన' బహిరంగ సభ చారిత్రాత్మకంగా నిలిచిపోయింది. తెలంగాణ ఉద్యమ కాలంలో వరంగల్ జిల్లా కేంద్రంగా జరిగిన అన్ని సభలకు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించడం ఆయనకు అదృష్టం వరించింది.

2014లో తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటీ చేసి సమీప స్వతంత్ర అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతిలో 18,376 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. 2018లో తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పై పోటీచేసి సమీప కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవ రెడ్డిపై 16,949 ఓట్ల మెజారిటీతో గెలిచాడు. తర్వాత 2018లో శాసనసభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా ఉన్నాడు. ముచ్చటగా రెండోవ సారి ఎమ్మెల్యేగా బరిలో నిలిచి తన స్థానాన్ని పెదాలపై చేసుకోవడానికి సిద్ధపడుతున్నారు.

డ్రాఫ్ట్ ఓటరు లిస్టు విడుదల



నవతెలంగాణ-సుబేదారి

భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు 2వ ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా ముసాయిదా డ్రాఫ్ట్ ఎలక్టోరల్‌రోల్ సోమవారం ప్రచురించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ తెలిపారు. పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభనియోజక వర్గాల లిస్టును హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పార్టీల తరపున రావు అమరేందర్‌రెడ్డి, శనిగరపు రాజు, ఏనుగుల రామ్ ప్రసాద్, కె.శ్యామ్‌సుందర్, లక్ష్మణ్, ఈవీ.శ్రీనివాస్, నేహాల్, సయ్యద్ ఫాయిజ్ ఉల్లాహ్, తహశీల్దారులు విజయ్ కుమార్, భావ్‌సింగ్,ఎన్నికల సిబ్బందితో అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ సమావేశం నిర్వహించారు. ఉన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముదాయిదా ఎన్నికల జాబితా ప్రకారం ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. ప్రతి ఒక్కరు ముసాయిదా ఎన్నికల జాబితాలో వారి పేరు నమోదు కాబడినదో లేదో వారి సంబంధిత పోలింగ్ స్టేషన్ నందు ప్రచురింపబడిన ఎన్నికల జాబితా బీఎల్‌వోల వద్ద ఉన్న జాబితాలో చూడాలన్నారు. ఈ ముసాయిదా ఓటరు జాబితాలో నూతన ఓటరుగా నమోదుకు, ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు మార్పులు, చేర్పులు, తొలగింపులు, సవరణల చేసుకొనుటకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. 2023 నవంబర్ 19లోపు అర్జిదారు తమ ధరఖాస్తులను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ డివిజినల్ అధికారికిగాని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, తహశీల్దారు కాని బూత్ లెవల్ అధికారికి గాని అందజేయలన్నారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనువారు **https://voterportal.eci.gov.in** లేదా ఓటరు హెల్ప్ లైన్ ఆప్ ద్వారా మొబైల్ నెంబర్ ద్వారా రిజిస్టర్ చేసుకొని దరఖాస్తు చేసుకోగలన్నారు. ఫారం 6 ద్వారా - జిల్లా వ్యాప్తంగా ఆక్టోబరు 10, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకొనుటకు దరఖాస్తు చేసుకోవలన్నారు. ఫారం 8 ద్వారా - ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు తప్పులు సరి చేసుకొనుట, సవరణ చేసుకొనుటకు, చిరునామా మార్పు చేసుకొనుటకు, ఓటరు జాబితాలో పి డబ్ల్యూ డి ఓటర్ల వైకల్యం రకంతో మార్పుల కొరకు దరఖాస్తు చేసుకోవలన్నారు. ఓటరు జాబితాపై ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రత్యేక ఓటరు ప్రచార రోజులు (నమోదు క్యాంపులను) తేది 26,27,ఆగస్టు 26,27,సెప్టెంబర్ 2,3 తేదీలలో నిర్వహించబడునని తెలిపారు.

బీఎల్‌వోలు ముసాయిదా ఓటరుజాబితా కాపీలతో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటూ దరఖాస్తులు స్వీకరిస్తారని పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గ ప్రజలు బూత్ లెవల్ అధికారుల వద్ద గల ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి తగిన దరఖాస్తులు సమర్పించాలన్నారు.

మద్యం దుకాణాల కేటాయింపుతో ఖజానా గలగల

63 మద్యం షాపులకు లక్కీడ్రా ద్వారా కేటాయింపులు

లక్కీడ్రా తీసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-మట్టెవాడ

మద్యం దుకాణాల లైసెన్సు కేటాయింపులతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. వరంగల్ రూరల్ పరిధిలోని వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట డివిజన్లలోని 63 మద్యం దుకాణాలకు గాను తెలంగాణ ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో టెండర్లు పిలవగా టెండర్ ఆఖరు తేదీ నాటికి ఊహించని స్థాయిలో 2938 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులకు పారదర్శకంగా డ్రాలు తీసిమద్యం దుకాణాలను సోమవారం కేటాయించారు. నూతన మద్యం పాలసీ 2023, 2025 సంవత్సరాలకు గాను లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపులు వరంగల్ నగరంలోని ఉర్సుగుట్ట వద్ద నున్న నాని గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఛైర్మన్‌గా ఉన్న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావులు ముఖ్య అతిథిలుగా హాజరై అందరూ చూస్తుండగా లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపులు జరిగాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన లాటరీ ప్రక్రియ కార్యక్రమం మధ్యాహ్నం 1గంట వరకు పూర్తయింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మద్యం దుకాణాల కేటాయింపులు అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరిగిందనిలాటరీలో గెలుపొం దిన మద్యందుకాణం దారులు లైసెన్స్ ఫీజులో 1/6 వంతు నగదు రూపంలో చెల్లించడంతో భారీగా ఆదాయం సమకూరిందనీ అన్నారు. డిసెంబర్ 1న ప్రారంభించే షాపులకు ముందస్తుగా నిర్వహించిన టెండర్ ప్రక్రియ కి దరఖాస్తులను ఆహ్వానించగా63 షాపులకు 2938 డీడీలు వచ్చాయని ఈ లెక్కన రూ.78.76 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రూరల్ సూపరిండెంట్ లక్ష్మణ్ నాయక్, డిసిపి బారి, వరంగల్ ఏసీసీ బోనాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పులో టీఆర్ఎస్ సంబరాలు



నవతెలంగాణ-మట్టెవాడ

ఊహించినట్టుగానే వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా రెండోసారి నన్నపునేని నరేందర్‌కే అవకాశం దక్కింది బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ మొదటి నుండి చెప్పుతున్నట్లుగానే ఒకటి రెండు చోట్ల మినహా మొత్తం సిట్టింగ్‌లకే అవకాశం యిచ్చారు. భారత రాష్ట్రసమితి తరపున వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థుల పేరును సోమవారం హైదరాబాదులో ప్రకటించారు. ఈ జాబితాలో తూర్పు ఎమ్మెల్యేగా నన్నపునేనే నరేందర్ పేరు ప్రకటించడంతో తూర్పులో బీఆర్ఎస్ శ్రేణులు, ఎమ్మెల్యే నరేందర్ అభిమానులు వాడవాడల సంబరాలు ఘనంగా చేసుకున్నారు. 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణసుధాకర్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చుతు, భారీ కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకుంటూ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. 25వ డివిజన్ మండిబజార్లో పెద్ద ఎత్తున బాణాసంచాలు పేల్చుతూ బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు ఆనందోత్సవాల్లో మునిగిపోయారు. 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌లు ఎమ్మెల్యే నరేందర్ కు పుష్పగుచ్ఛము అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో బారాస శ్రేణులు శివనగర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్దకు వచ్చి రంగులు చల్లుకుంటూ ఎమ్మెల్యే నరేందర్‌ను భుజాల మీదికి ఎత్తుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-ఐనవోలు

బీఆర్ఎస్, టీజేఎస్ తదితర పార్టీల్లోని పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరి కండువాలు కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో ఏకలవ్య రాష్ట్ర ఛైర్మన్ రాయపురం సాంబయ్య, ఐనవోలు 1వ వార్డు సభ్యురాలు లలిత వెంకటనారాయణ,13వ వార్డ్ సభ్యులు బుద్ర మమతసతీష్, మాజీ ఉపసర్పంచ్ మామునూరి నర్సయ్య, జనసేన మండల అధ్యక్షులు ఎండీ.రహీంఖాన్, 200మంది ఎకలవ్య సంఘ నాయకులు, వివిధ సంఘాల నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్, మైనారిటీ అధ్యక్షులు ఎండీ.రహీంపాషా, ఐనవోలు గ్రామపార్టీ అధ్యక్షులు బరిగెల భాస్కర్, పున్నేలు గ్రామ అధ్యక్షులు ఇల్లందుల సారయ్య, దోమకొండ హరీష్, మరుపట్ల రాజారాం, కొత్తూరి ప్రతాప్, బొల్ల అశోక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

జీపీ రికార్డులు పరిశీలించిన డీఆర్డీఓ ఆకవరం



నవతెలంగాణ-కమలాపూర్

మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ, వాటి పనితీరును డిఆర్‌డిఓ శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. అనంతరం డిఆర్డిఓ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేసే ఉద్దేశంతో వారి పనితీరుఆధారంగా పరిగణలోకి తీసుకొని రెగ్యులరైజ్ చేస్తామని, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ పనితీరు బాగాలేని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మరొక ఆరునెలల పాటు ప్రొబేషనరీ పీరియడ్ ఉంటుందని, అప్పటికి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరుమెరుగుపడితే రెగ్యులరైజ్ చేస్తామని తెలిపారు. కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, దేశ్‌రాజపల్లి, ఉప్పల్ పల్లి, వెంకటేశ్వరపల్లి, మర్రిపల్లి, వంగపల్లి, మాదన్నపేటలాంటి ఏడు గ్రామాల్లో గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ, వాటి పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లవి, ఎంపీఓ విమల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లాకి మళ్లీ ఎమ్మెల్యే టికెట్



నవతెలంగాణ-డెస్క్

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుండి బీ ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దింపేందుకు సీఎం కేసీఆర్ మళ్లీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికె టికెట్ కేటాయించడంతో సోమవారం పరకాలలో పట్టణంలోని స్థానికబస్టాండ్ కూడలిలో టీఆర్ఎస్ నాయకులు బాన సంచాలు పేల్చి సంబరాలు జరిపారు. అనంతరం స్థానిక టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి మళ్ళీ రావడం ఖాయం అని అదేవిధంగా పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హ్యాట్రిక్ సాధించి ప్రతిపక్షాలకు దిమ్మదిరిగే దీటుగా విజయ దుంబింబి మోగిస్తారని, అందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సైన్యంగా పనిచేసి గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గత పాలకులు చేయలేని అభివృద్ధి చేసి చూపాం : పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

నర్సంపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నికైన పాలకులు చేయలేని అభివృద్ధి పనిని మేము గత ఐదేళ్లలో చేసి చూపామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గతఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలుగా కొనసాగిన నాయకులు చేయలేని అభివృద్ధి పనులను గత ఐదు సంవత్సరాలలో చేసి చూపామని అన్నారు. గ్రామ గ్రామాన రోడ్లవిస్తరణ, లింకేజీరోడ్డు వేయించి మండలంలోని అన్ని గ్రామాలకు సుదూరమార్గాలు ఏర్పాటు చేశామన్నారు. చెన్నారావుపేటలో మున్నేరువాగుపై రూ.40 కోట్ల వ్యయంతో, తిమ్మరాయినిపహాడ్‌లో రెండు బ్రిడ్జి నిర్మాణాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. మండలంలో కురిసిన వడగండ్ల వానతో రైతులు నష్టపోయారని తెలిసి అధికారులను అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను పరిశీలించిన, రైతులకు వెన్నుదన్నుగా నిలబడి రూ.6 .44 కోట్ల పరిహారం చెల్లించే విధంగా విధివిధానాలు తయారు చేసి రానున్న 25 నుండి పంట నష్టపరిహారం రైతులుఅందించనున్నట్లు వారు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన అభివద్ధి పనులపై కనీసం ప్రెస్ మీట్ పెట్టి అడిగే నాయకులు లేరని ఎద్దేవాచేశారు. నియోజకవర్గంలో ప్రతీఇంటికి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు లేవని, కేవలం సీఎం కేసీఆర్ పక్షమే సాగుతుందన్నారు.

అనంతరం మండలంలోని వివిధ పార్టీలకు సంబంధించిన 65 కుటుంబాలు ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీలోచేరగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొట్టే వెంకట రత్నం, రాజబోయిన పున్నెష్, మర్రి సురేష్, చిన్నపెల్లి పోశాలు,తిక్క కమల్ హసన్, బద్దెపూరి కుమారస్వామి, మాసారపు శ్రీనివాస్, జన్ను సాగర్, మైనార్టీ నాయకులు షేక్ రఫిక్‌పాషా, షేక్ మున్నీర్ పాషా, మహ్మద్ రహమత్ పాషా, షేక్ కలిల్ పాషా, కాసోజు రామాచారి, రాళ్లబండి ప్రసాద్, తౌడోజు ఉపేంద్రా చారి, పర్వతపు నారాయణ, కోయగురి కుమారస్వామి, కందిగొండ శ్రీను, శ్యామంతుల రవి, కోడూరి సాంబరాజు, రాంబాబు, పోలోజు బ్రహ్మం, మర్రి శ్రీను, మహిళలు తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపిటిసి మర్రి కవిత, ఉప సర్పంచ్ మేడిద కుమార్, సొసైటీ డైరెక్టర్ నీలం సాంబయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు బొప్పిడి పూర్ణచందర్రావు, నాయకులు రెడ్డి నాగార్జున రెడ్డి, వల్లపుశ్రీనివాస్, బోడ పూలు నాయక్, కొలిశెట్టి పూర్ణచందర్రావు, గంగాపురం రాజు, గంగాపురం రమేష్, ఎండి.హాజహర్, గులాం మహమ్మద్, నజీర్, తోట కూరి రాజు, ఓర్సు రవి, మర్రి రామస్వామి, జన్ను సురేష్, చిన్నపెల్లి వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి సుధాకర్, పీసరి వెంకన్న, తదితరులు ఉన్నారు.

గొర్ల పంపిణీలో ఎమ్మెల్యేల జోక్యంఎందుకు?

జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్



నవతెలంగాణ-మట్టెవాడ

గొర్రెల పంపిణీ చేయడంలో ఎమ్మెల్యేల జోక్యం ఎందుకని అవినీతిని ప్రోత్సహించడానికేనా ఇదంతా అని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ అన్నారు. సోమవారం గొర్రెలు మేకల పెంపకం దారులసంఘం హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం ఎంజీఎం దగ్గరలోని డాక్టర్ అసోసియేషన్ బిల్డింగ్‌లో గంటేసమ్మయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవీందర్ మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ కోసం గ్రామాలలో తీసిన డ్రాలకు విరుద్ధంగా ఎమ్మెల్యేలు తమపార్టీ నాయకులకు సీరియల్ ప్రకారం కాకుండా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని పేర్లురాసి పంపిస్తున్నారని వీరికి ఇవ్వాలని, అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని, ఈ విధానాన్ని వలన గ్రామాలలో అల్లర్లు సష్టించడం కోసం కలిసి ఉన్న వారందరినీ గ్రూపులుగా చేసే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని దీన్నివెంటనే ఎమ్మెల్యేలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గొర్ల కాపరుల కుటుంబాలకు గొర్రెలకు బదులు నగదు బదిలీ చేస్తే ఎలాంటి అవకతవకలు జరగవని అనేకసందర్భాల్లో ఆందోళన పోరాటాల నిర్వహించిన ప్రభుత్వం స్పందించకపోవడమంటే మధ్య దళారులను, అవినీతిపరులను ప్రోత్సహించడమేనని తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

సంగం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ఈనెల 15 నుండి జిల్లాలో ఉన్న అంగళ్ల సర్వేలు చేయడం జరిగిందనీ ఈ సందర్భంగా అనేక సమస్యలు సర్వేబృందం దృష్టికి వచ్చిందనీ ప్రధానంగా మున్సిపాలిటీ గ్రామ పంచాయతీలు అంగళ్లను వేలం పాటల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటున్నారే తప్ప అంగళ్లలో మౌలిక సదుపాయాలైన పశువులకు, గొర్లకు ,నీటితొట్లు, షెడ్లు, అమ్మకం, కొనుగోలుదారులకు, మంచినీటి, సౌకర్యం కల్పించడం లేదని రహదారుల పేరుతో రూ.100లు నుండి ఒక్కొక్క దానికి రూ.250లు వసూలు చేస్తున్నారని లింగయ్య అన్నారు. జిల్లా అధికారులు అంగడిలపై దష్టి సాధించి మౌలిక సదుపాయాలు కల్పించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రమేష్, బండి పర్వతాలు, బండారు నారాయణ, పోటు రాజ్ కుమార్, గోదాల సంపత్, నల్లబెట్ల చిన్న రాజు, పిడుగు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల సభలతో పరిష్కారం కాని సమస్యలు

అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

గైర్హాజరైన అధికారులపై చర్యలేవి ? అంటూ ప్రశ్నల వర్షం



నవతెలంగాణ-పర్వతగిరి


గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకు ఒకసారి మండల సభలు ఏర్పాటు చేసింది. కానీ ఇందుకు భిన్నంగా ఆ సభలతో సమస్యలుమాత్రం పరిష్కారంకావడం లేదని,అధికారుల పనితీరు బాగోలేదని, మండలం లోని ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసి లు ఆగ్రహం వ్యక్తంచేశారు. పర్వతగిరి మండల పరిషత్ సమావేశమందిరంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా మొదటగా అధికారులు తమ పనితీరును నివేదికల రూపంలో చదివి వినిపించారు.కాగా వారి పనితీరుపై మాత్రం ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గత మండల సభలో సమీక్షించిన సమస్యలు మళ్లీ పునరావృతమవుతున్నాయని,అనుకున్న సమస్యలను అధికారులు పట్టించుకోకుండా ఎలాంటి పర్యవేక్షణలు లేని కారణంగా పరిష్కారం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖలో తీరని అలసత్వం జరుగుతుందని, గ్రామాల్లో గత మార్చిలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసినా బిల్లులు, ఎం బిలు ఆన్‌లైన్‌కాక ఆగిపోయాయని,అలాగే నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు చేపట్టి పూర్తిచేసినా వాటి బిల్లులురాక సర్పంచ్‌లు సతమతం అవుతున్నామని, అధిక వడ్డీలకు తెచ్చి అప్పులపాలవుతున్నామని కొంతమంది సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన చెందారు.అలాగే విద్యుత్, నీటిపారుదల, ఉద్యానవన,రోడ్డు భవనాలు తదితర శాఖల్లో పనితీరు సక్రమంగా జరుగడం లేదని,సభా దష్టికి తీసుకువచ్చారు.

గత మండల సభలకు గైర్హాజరైన అధికారులపై ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని సభా ప్రాంగణంలో ప్రశ్నల వర్షం కురిపించి ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇట్టి సమస్యల పై స్పందించిన జడ్పీటిసి మాట్లాడారు. ఏదిఏమైనా మండల సభల ద్వారా సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్యఅవగాహన రాహిత్యం లేకుండా వున్నపుడే సమస్యలు పరిష్కారం అవుతాయని జెడ్పీటీసీ బానోతు సింగులాల్ సభాముఖంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు,జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, పర్వతగిరి, చౌటపల్లి సొసైటీల చైర్మన్‌లు మనోజ్ కుమార్ గౌడ్, దేవేందర్,రైతుబంధు కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,తహశీల్దార్ వెంకటస్వామి, యంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారు లను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించి, మరి కొన్ని సమస్యల పరి ష్కార్థం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఆయా వినతులు నిర్దేశిత గడువులో గా పరిష్కరించి జవాబు దారిగా నిలవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారి గా ఇంజనీరింగ్12,హెల్త్, సానిటేషన్04,ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)11,టౌన్ ప్లానింగ్ 32, ఉద్యాన వన విభాగం02,మొత్తం 61,అనంతరం అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఇటీవల వరదల నేపథ్యంలో అధికారులందరు సమష్టిగా కషి చేయడంపై అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా పారిశుధ్యం మరింత మెరుగ్గా జరిగేం దుకు ప్రతిరోజు ఉప కమిషనర్ లు, సీఎం హెచ్ ఓ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.

నాలల పూడికతీత ప్రణాళిక బద్ధంగా,సమర్థ వంతంగా చేయడం వల్ల ఇటీవల వరదలకు నీరు ఆగకుండా సాఫీగా వెళ్లాయని, దీనిని కొనసాగించి ఇంకను నాలల్లో పేరుకుపోయి ఉన్న డెబ్రిస్, వ్యర్థాలను తొలగించాలని ఇంజనీరింగ్ అధికా రులను ఆదేశించారు.వర్షాకాలం దష్ట్యా డెంగ్యూ మలేరియా , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకొంటూ మలేరియా విభాగం ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించదాంతో పాటు ప్రజల అవగాహన కల్పించాలని అన్నారు.ఈనెల 26 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్లో 50 వేల మొక్కలను నాటుటకు చర్యలు తీసుకోవాల న్నారు.నగరంలో చేపడుతున్న నాలల విస్తరణ, అనధికార నిర్మాణాల తొలగింపు పనులలో వేగం పెంచి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశించారు. ఇటీవల అనాథల సర్వే విజయవంతంగా పూర్తి చేశారని, గహలక్ష్మి సర్వే కూడా త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం వచ్చిన నిర్లక్ష్యాన్ని వీడి, అందరూ ఐక్యతతో సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనీసుర్ రషీద్, ఆర్. ఎఫ్.ఓ. పాపయ్య ఎస్. ఈ కష్ణారెడ్డి, సి.ఎం.హెచ్.ఓ.డా. రాజేష్,,సిటీ ప్లానర్ వెంకన్న,సెక్రటరీ విజయ లక్ష్మీ, బయాలజీస్ట్ మాధవ రెడ్డి, డి.ఎఫ్. ఓ.శంకర్ లింగం,డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కష్ణ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంజేపీటీబీసీ డిగ్రీ కళాశాలలో

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహాత్మా జ్యోతిబా పూలే హనుమకొండ, ములుగు డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంజేపీటీ బీసీ వర్ధన్నపేట సంక్షేమ గురుకుల కళాశాల (ఎల్లాపూర్) ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-2024 విద్యాసంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ అధ్వర్యంలో హనుమకొండ, ములుగు డిగ్రీ కళాశాలలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం హనుమకొండ బాలికల డిగ్రీ కళాశాలలో బీఏ ఎల్ఎల్‌బీ, ఎస్‌వైడీసీ కోర్సులో ములుగు బాలికల డిగ్రీ కళాశాలలో బీఏ ఇపీహెచ్, బికాం సీఏ, బీఎస్సీ ఎంపీసీఎస్, బీజెడ్‌సీ కోర్సులలో ప్రవేశాల కోసం ఈ నెల 31 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.

పై కోర్సులలో ప్ర వేశాల కోసం ఇంటర్ ఉత్తీర్ణులైన వి ద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యా ర్థులు కళాశాలకు నేరుగా వచ్చి దరఖా స్తు ఫారాలు పొందవచ్చన్నారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు గురుకుల భోజన వసతి సౌకర్యంతోపాటు నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతరములు ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. ఇతర వివరాల కోసం 9154102621 నెంబర్ లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తొర్రూర్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో నిరుపేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తూ విద్యార్థులకు చదువును దూరం చేస్తున్నారని వెల్లికట్టే ఉపసర్పంచ్ దీకొండ యాకన్న గౌడ్ అన్నారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంధు వెంకన్న, ఎద్దు మల్లేశం, బందు శ్రీనివాస్, యాసారపు మల్లేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

జనగామ, మహబూబాబాద్

మంగళవారం 22 ఆగస్టు 2023

ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



వెంకటాపురం గ్రామ కేవులతండాలో ఉచితంగా నిర్వహిస్తున్న కంటి పరీక్షలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ కోరారు. మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు రోజురోజుకు వైద్య ఖర్చులు పెరుగుతున్న తరుణంలో ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో గ్రామ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ కూడా ఇప్పిస్తున్నానని అన్నారు. తండాలో 85మంది కి కంటివైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఉప సర్పంచ్ ధారావత్ రవి, పుల్య నాయక్, రామచంద్ర నాయక్, లక్పతి నాయక్, కేవులతండా ప్రజలు, శరత్ లేజర్ నేత్ర వైద్యశాల డాక్టర్ అనూష, వంశీ తండవాసులు పాల్గొన్నారు.

త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అధిక నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని 23వ వార్డు పరిధిలోని బాబాగుట్ట ఏరియా త్రాగునీటి సరఫరా కొరకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 5 లక్షల రూపాయలతో పైపులైను నిర్మాణ పనులకు, శ్రీరాం భద్రయ్య కాలనీలో మున్సిపల్ సాధారణ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాల శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, స్థానిక కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రఘు, గద్దె రవి, గోగుల రాజు, ఎండి.రఫిక్, ఎస్.కె.ఖలీల్, జన్ను మహేందర్, ఇస్మాయిల్, రఘు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను గెలిపించుకోవాలి...

తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖ అభివృద్ధికి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ని గెలిపించుకోవాలని మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించినట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని డోలు చప్పులతో పోతురాజు ఆటపాటలతో ముత్యాలమ్మ తల్లికి మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీ బోనాలు చెల్లించి గొర్రెపోతులు సమర్పించారు. పట్టణంలోని కోర్టు సెంటర్లో ఉన్న ముత్యాలమ్మ తల్లికి బోనం చెలించి వెండి కండ్లు, ముక్కుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేసి దుప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బోనాల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల శ్రీనివాస్, మారినేని శ్రీదేవి రఘు, గద్దె రవి, గోపరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సుధాకర్ రావుకు అభినందనలు

నవతెలంగాణ-పాలకుర్తి

చెన్నూరు (పాలకుర్తి) మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొముల సుధాకర్ రావు రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడంతో సోమవారం మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కారి శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషితో సుధాకర్ రావుకు ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్‌గా సీఎం కేసీఆర్ నియమించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి మాధవరావు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల పరిషత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ గూడ దామోదర్, నాయకులు ఎండి అఫ్రోజ్, దొంతమల్ల గణేష్, నోముల సతీష్, గజ్జి సంతోష్, మూల వెంకటేశ్వర్లు, కరుణాకర్ రెడ్డి, వెంకటయ్యలతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సుధాకర్ రావు ప్రమాణస్వీకానికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దవంగర



తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు, మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకానికి తరలిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనసింహారెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, శ్రీరాం సుధీర్, పాకనాటి సోమారెడ్డి, బానోత్ వెంకన్న, బానోత్ రవీందర్ నాయక్, బొమ్మెరబోయిన రాజు, జలగం వెంకటయ్య, జాటోత్ కమలాకర్, మొర్రిగాడుదుల శ్రీనివాస్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, కొండపల్లి విజయ్ పాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

డోర్నకల్ టికెట్ రేసులో భూపాల్ నాయక్

కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించండి

నవతెలంగాణ-నర్సింహులపేట



డోర్నకల్ నియోజకవర్గంనుండి కాం గ్రెస్ పార్టీ టికట్ ఆశిస్తున్న ననావత్ భూ పాల్ నాయక్ తరపున టీపీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డి.వై.గిరిని ఈ రోజు గాంధీభవన్‌లో ఆఫీస్ మేనేజర్‌కు ధరఖాస్తు అందజేశారు. టీపిసిసి ఆదేశా నుసారం శాసన సభ ఎన్నికల్లో టికెట్ ఆశిస్తున్న ఆశావహులు తమ బయోడేటా తో గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించగా డోర్నకల్ నియోజక వర్గం నుండి యువ పారిశ్రామిక వేత్త భూపాల్ నాయక్ ధరఖాస్తు చేశారు. తన ధరఖాస్తును టిపీసీసీ పరిశీలించి తనకు టికెట్ ఇస్తే డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని భూపాల్ నాయక్ చెప్పారు. కొండగల్ నియోజకవర్గం వ్యక్తి అయిన హైదరాబాద్‌లో వ్యాపారం చేస్తూ గత 5 సంవత్సరాల నుండి కురవి మండలంలో 100 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం చేపిస్తున్న ఇక్కడి ప్రజల బాధలు చూసి రాజకీయాల్లోకి రావాలని అనిపించిందని ఆయన వివరించారు. స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తప్పకుండా నన్ను ఆశీర్వాదించాలని భూపా ల్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని తొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతలపెల్లి, వెంకటాపురం, గోపాలగిరి, మాటేడు గ్రామంలో మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా మొగుళ్ళ లింగన్న గౌడ్, కార్యదర్శి గుండాల వెంకన్న, గోపాలగిరి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా చింతకుంట్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ధర్మారపు యాకయ్య, మాటేడు గ్రామ పార్టీ అధ్యక్షుడిగా నలమాస మహేష్, ప్రధాన కార్యదర్శి పళ్ళ నరసింహారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జక్కుల రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నూతన కమిటీలు పార్టీని బలోపేతం చేస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోఆర్డినేటర్లు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, మేకల కుమార్, చెవిటి సధాకర్, కాందాడి అచ్చిరెడ్డి, సుంచు సంతోష్, మహేందర్, జాటోత్ రవి నాయక్, దేవరకొండ శ్రీనివాస, రాయిపెల్లి రాజు, బొలగాని స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

సిరిపురంను సందర్శించిన కేంద్ర పరిశీలన అధికారి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని సిరిపురం గ్రా మంలో ఎస్ఎస్‌జీ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పరిశీలన అదికారి వేణు సోమవారం గ్రామా న్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మాధవి, ఎంపిడిఓ సురేందర్, ఏడీఆర్‌డీవో నురుద్దిన్, ఎస్‌బీఎం కరుణాకర్, ఎంపీవో మల్లికార్జున్, ఏపీఎం శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి శంకర్, సీసీ శ్రీకాంత్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు సారయ్య వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఊర్మిళ, భవాని పాల్గొన్నారు.

మద్యం షాపుల్ని రద్దు చేయాలి

పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-మహబూబాబాద్



కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి మద్యం టెండర్లపై ఉన్న ఆత్రుత అర్హులైన పేదలకు ఇళ్ళు ఇచ్చే ఆలోచనలో లేదని తక్షణం మొత్తం టెండర్లను రద్దు చేయాలని పీవైఎల్ మహా-బాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమ పాపన్న, గణేష్, పిఓడబ్ల్యు నాయకురాలు సామ రజిత అన్నారు. సోమవారం మహా-బాద్ పట్టణంలోని మద్యం టెండర్లను రద్దు చేయాలని పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం మద్యం టెండర్ల డ్రా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉచిత పథకాల పేరుతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా కొత్త హామీలను ఇస్తుందని అన్నారు. గడిచిన తొమ్మిదేండ్ల సమయంలో అర్హులైన పేదలకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఎందుకు పంపిణీ చేయలేదో, దళితులకు మూడెకరాల భూమి, దళిత, బీసీ బంద్ ఎంతమందికి అందించిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల కోసం పెద్ద పెద్ద భవనాలు నిర్మించి, రోడ్లు వెడల్పు చేయడం ఒక్కటే అభివృద్ధి కాదని, అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి కనీస అవసరాలైన తిండి, బట్ట, ఉండడానికి ఇండ్లు అందుబాటులో ఉండాలన్నారు. గృహలక్ష్మీ పేరుతో ప్రజలకు 3లక్షల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం 3లక్షల రూపాయలతో ఎలా ఇల్లునిర్మాణం జరుగుతుందో చెప్పాలని, పెరిగిన ధరలను అంచనా వేయకుండా 3లక్షలతో చేతులు దులుపుకోవాలని చూస్తుందని ఎద్దేవాచేశారు. పొట్ట కూటికోసం గ్రామాలను వదిలి సంవత్సరాల తరబడి ఇంటి అద్దె చెల్లిస్తూ దుర్భర జీవనం గడుపుతున్న ఆటో, భవన నిర్మాణ కార్మికులతో పాటు, అడ్డకూలీలు, సాధారణ ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. అర్హులైన వారికి ఫించన్లు, కొత్తరేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో విస్తృతంగా ప్రబలుతున్న విషజ్వరాల నియంత్రణకై ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని, అనారోగ్యం కారణంగా ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నారని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడిపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్, పీవోడబ్ల్యూ నాయకులు సామ రజిత, మునితా, కలపన, సురేష్ తెల్లబోయినా కృష్ణ, ఏకాంబరం, జగన్, ఉపేందర్, శ్రీను, కళ్యాణ్, రాము, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హమాలీ కార్మికుల సంక్షేమం కోసం తక్షణమే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటీయూ) ఆధ్వర్యంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ సుభాషినికి హమాలి యూనియన్ జిల్లా నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5 లక్షల మంది ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో హమాలీ కార్మికులు ఉన్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది ఉత్సవాలు జరుపుకున్న హమాలీ కార్మికులకు మాత్రం ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా హమాలీ కార్మికులు తమ సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ హమాలీ కార్మికుల సంక్షేమంపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికుల సంక్షేమం కోసం హెల్పర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు 50 ఏళ్ల దాటిన కార్మికులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజికంగా అట్టడుగు వర్గాలకు చెందినటువంటి హమాలి కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరైనది కాదని అన్నారు. సమాజంలో ప్రజలకు కావలసినటువంటి వస్తువులు ఆహార ధాన్యాలు ప్రతి నిత్యవసర సరుకులు ప్రజలకు చేరవేయడానికి హమాలి కార్మికులకు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న హమలి కార్మికుల కోసం ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు సాధన కోసం పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా హమాలి కార్మికుల ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి బైరగొని బాలరాజ్, జిల్లా నాయకులు పాండ్యాల అంజయ్య, జి.రాజు, కూరాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కారం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బయ్యారంమండలంలోని మిర్యాలపెంట బోటితండాకు చెందిన బానోత్ రాందాస్ తన కుమారునికి 5వ తరగతి గురుకుల సొసైటీ నందు బ్యాక్ లాగ్ సీటు ఇప్పించాలని కోరారు. డోర్నకల్ మండలం మండలం గొల్లచర్ల గ్రామ శివారు సర్వేనెంబర్ 352/బి కబరస్తాన్‌కు చెందిన ఒక ఎకరం భూమిని భూమిని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని విచారించి తగు న్యాయం చేయగలరని కోరారు. పట్టణానికి చెందిన సర్వేనెంబర్ 253లో గల 6.29 గుంటల భూమి తమ తాత ముత్తాతల, తల్లితండ్రులకు ఇనాం క్రింద ఇచ్చిన భూమి అని మేమె ఖాస్తు చేసున్నందున వారసులుగా తమ పేరుపై పట్టాచేసి ఇవ్వగలరని కోరారు. కేసముద్రం మండలం అర్పణపల్లి నుండి రాజంపల్లి గల మెటల్ రోడ్డు పై గల భూమిని ఆక్రమించి బిల్డింగ్‌లు నిర్మించుకునున్నారని ప్రభుత్వ భూమిని కాపాడి పర్మిషన్ లేకుండా బిల్డింగ్‌లు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.శ్రావణ్ కోరారు. కేసముద్రం మండలం గాంధీనగర్‌కు చెందిన బానోత్ మోహన్ తన భూమిని సర్వే చేసి పోడు హక్కు పత్రం ఇప్పించగలరని కోరారు.

అధికారులు, మండలాలలో తహసీల్దార్‌లు రూల్ ప్రకారం పరిష్కారం చేసే దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్‌లో (88) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జెడ్పీ సీ.ఈ.ఓ రమాదేవి, డిఆర్డీఏ పి.డి సన్యాసయ్య జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హనుమండ్ల ఝాన్సీ రెడ్డి లోకల్...

పౌరసత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

సేవ చేయడానికే అమెరికా వదలి రాజకీయాల్లోకి

ప్రజలు అవకాశం ఇస్తే భవిష్యత్తుకు భరోసనిస్తా

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



తన పౌరసత్వంపై బీఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని, హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లోకల్ అని, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో కాంగ్రెస్ మండల విస్తత స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు ఆమె కాంగ్రెస్ శ్రేణులు ద్విచక్ర వాహన ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, హమ్యా నాయక్‌తో కలిసి మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవలు అందించడం కోసమే అమెరికా విలాసవంతమైన జీవితాన్ని వదిలి వచ్చానని చెప్పారు. తన స్థానికత గురించి స్థానికేతరులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సుదీర్ఘకాలంగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే.. భవిష్యత్తుకు భరోసా కల్పిస్తానని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లిని పాలకుర్తి నుండి సాగనంపినప్పుడే నియోజకవర్గ ప్రజలకు విముక్తి కలుగుతుందన్నారు. గులాబీ కార్యకర్తలకే కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి పదేళ్ల కావస్తున్న నేటికి గ్రామాలు విద్య, వైద్య రంగాల్లో అభివద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివద్ధి చేయాలని తలంపుతో సోనియా ప్రత్యేక రాష్ట్రాన్ని చేస్తే, కేసీఆర్ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. బంగారు తెలంగాణ పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

ఎర్రబెల్లి మాయమాటలను ప్రజలు నమ్మరు...

ఎర్రబెల్లి మాయమాటలను ప్రజలు నమ్మరని ఝాన్సీ రెడ్డి చెప్పారు. దయాకర్ రావు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఆయన పాలనలో నియోజకవర్గంలోని సీసీ రోడ్ల పనులు జరిగాయి తప్పా, విద్య వైద్య రంగాల్లో గ్రామాలు ఆమడ దూ రంలో ఉన్నాయని చెప్పారు. దేశం మొత్తం రాహుల్ గాంధీ నాయకత్వం కోసం ఎ దురు చూస్తుందని, రాష్ట్రంలో సైతం రేవంత్ రెడ్డి నేతత్వంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాల నను అంతమొందించడానికి కాంగ్రెస్ శ్రేణులు రాబోయే రోజుల్లో సమన్వయంతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలను పదేళ్లుగా అధికార పా ర్టీ నాయకులు వేధింపులకు గురి చేస్తూనే ఉన్నారని, ఇక వారి ఆటలు సాగవని హెచ్చరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, పార్టీ అధికార మే లక్ష్యంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతస్థాయిలో ప్రచారం చే పట్టాలని కార్యకర్తలను కోరారు.

మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ దేనని ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలుగా కషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, ఉపాధ్యక్షుడు రంగు మురళీ, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఉష, మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, లావణ్య, దాసరి శ్రీనివాస్, బానోత్ సీతారాం నాయక్, ఈదురు సైదులు, దుంపల కుమారస్వామి, యూత్ నాయకులు కనుకుంట్ల నరేష్, పస్నీరు వేణు, ఆవుల మహేష్, అనపురం వినోద్, ఎరుకల సమ్మయ్య, గద్దల ఉప్పలయ్య, రంగు అశోక్, సాంబ, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా ఉండాలి

అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామపంచాయతీస్థాయి అభివృద్ధిలో అధికారులు జవాబుదారీగాపని చేయాలని పనులు వేగవంతంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మండల మున్సిపల్ గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీలలో మొక్కల పెరుగుదల ఉండాలని ప్లాంటేషన్లో లక్ష్యాలను సాధించేందుకు మొక్కలు నాటేందుకు గుంతలు తీయించడం వంటి పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. వైకుంఠధామాలు సెగ్రిగేషన్‌షెడ్స్ నిర్వహణ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు వంటి కార్యక్రమాలను పటిష్టంగా అమలుపరచాలన్నారు.

దూరంగా ఉన్న వైకుంఠధామాలకు మిషన్ భగీరథ కనెక్షన్లు తీసుకోవాలని వీలుకాని పక్షంలో సోలార్ సిస్టం ద్వారా ఏర్పాట్లు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని విధులలో నిర్లక్ష్యం వాటిస్తే సహించబోమని తెలియచెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య డిపిఓ నర్మద ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు ఎంపీవోలు ఈజీఎస్ పిఓలు తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు సెలక్షన్‌లో....

కొల్లాపురం గ్రామానికి అన్యాయం..

న్యాయం చేయాలంటున్న దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు

నవతెలంగాణ-గూడూరు



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీలకు న్యాయం చేయాలని సందేశంతో సీఎం కేసీఆర్ బీసీ బంధు ప్రవేశపెట్టారు. కానీ దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఏ ఒక్కరి కూడా బీసీ బంధు వర్తించకపోవడం మండలంలోని కొల్లాపురం గ్రామానికి తీవ్ర అన్యాయం జరిగిందంటూ దరఖాస్తు దారులు ఆందోళన చెందుతున్నారు. దరఖాస్తు స్వీకరణలో భాగంగా గ్రామానికి చెందిన పలు బీసీ కులస్తులు, మంగలి, చాకలి, గౌడ, కుమ్మరి, వడ్రంగికులస్తులు గ్రామం నుండి 14 దరఖాస్తులను చేసుకున్నారు. కానీ సెలక్షన్‌లో మాత్రం మం డలంలోని 39 గ్రామపంచాయతీలో 38 గ్రామపంచాయతీలలో దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులకు మొదటి విడతలో 54 మందికి అవకాశం కల్పిస్తూ లిస్టు విడు దల చేశారు. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే కొల్లాపురం గ్రామంలో 14 మంది బీసీ బంధు కోసం దరఖాస్తు చేసుకుంటే ఏ ఒక్కరి కూడా అవకాశం కల్పించకుండా సెలక్షన్ చేయడం పై కొల్లాపురం బీసీ బంధు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తీవ్ర ఆగ్రహానికి అసహనానికి గురవుతున్నారు. కొల్లాపూర్ గ్రామంలోని బీసీలకు ఓ న్యాయం, ఇతర గ్రామాల బీసీలకు ఓ న్యాయమా అంటూ అసలు కొల్లాపురం గ్రామంలోని బీసీలకు ఎందుకు సెలక్షన్‌లిస్టులో ప్రాధాన్యత కల్పించలేదు అని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెలక్షన్ చేసింది ఎవరు? గ్రామంలోని ఏ ఒక్కరికి బీసీబంధు వర్తించకపోవడం ఏమిటి? తప్పిదం ఎక్కడ జరిగింది. అనేది పునరాలోచించి తక్షణమే బీసీ కులస్తులకు విడతల వారీగా న్యాయం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నారు

మాకు న్యాయం చేయండి : దరఖాస్తుదారుడు సోమయ్య



బీసీ బంధు అమలులో మా గ్రామానికి అన్యాయం జరిగింది. కెసిఆర్ బీసీ బంధు ప్రవేశపెట్టిన తర్వాత ఎంతో సంతోషంగా దరఖాస్తు చేసుకున్నాం కానీ మాకు నిరాశ మిగిలింది. దరఖాస్తు తీసుకున్న వారిలో కొందరికైనా ఇప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలి, మొదటి విడతలో కొంత మందికైనా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

మా కొల్లాపురం గ్రామానికి న్యాయం చేయాలి : కొల్లాపురం సర్పంచ్ ఎన్నింటి సుధాకర్ రావు




బీసీ బందు మండల సెలక్షన్ లిస్టులో మా గ్రామానికి అన్యాయం జరిగింది. తక్షణమే మా గ్రామంలో దరఖాస్తు చేసుకున్న బీసీలకు న్యాయం చేయాలి. గ్రామంలో దరఖాస్తు చేసుకున్న వారిలో సెలక్షన్ లిస్టులో ఏ ఒక్క పేరు రాకపోవడం తీవ్ర అన్యాయం జరిగింది. తక్షణమే మా గ్రామంలోని బీసీలకు న్యాయం చేయాలి.

మూసివేసిన గ్రంథాలయం

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-నరసింహులపేట



ఖాళీ సమయంలో గ్రంథాలయాలకు వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు తరచూ ప్రసంగాలు చేస్తూనే ఉంటారు. కానీ గ్రంథాలయాలు మూ తపడుతుంటే మాత్రం వాటిని తెరిపించేందుకు ఏమాత్రం ప్రయత్నాలు చేయడంలేదు. కొన్ని చోట్ల సిబ్బంది కొరతతో గ్రంథాలయాలకు తాళం పడుతుంది. తాత్కాలిక సిబ్బందిని నియమించి గ్రంథాలయాలను పునఃప్రారంభించే అవకాశాలు ఉన్నప్పటికీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదిశగా చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది. మండల కేంద్రంలో గ్రంథాలయం సుమారు నాలుగు సంవత్సరాలు మూతపడి దాటిన కూడా గ్రంథాలయం పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. ఈ మధ్యకాలంలో మళ్లీ ఒక నెల రోజుల క్రితం నూతన గ్రంథాలయం అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించి రెండు మూడు రోజులు నడిపించి మళ్లీ మూసి వేశారు. మండల కేంద్రంలో ఉన్న శాఖాగ్రంథాలయం గత నాలుగేళ్లుగా తలుపులు తెరచుకోలేదు. మూతపడే ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు రెగ్యులర్ సిబ్బందినో, కాంట్రాక్టు సిబ్బందినో నియమించి మూ తపడిన గ్రంథాలయాలను తెరిచే బాధ్యత ఎంతైనా ఉంది. మండల కేంద్రంలో గ్రంథాలయం మళ్లీ ప్రారంభించాలని పలు సంఘాల నాయకులు విద్యార్థులు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

హాజరుకాని, మధ్యలో వెళ్లిపోయిన అధికారులకు నోటీసులు ఇస్తాం

ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు

నెల్లికుదురు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించగా విద్యుత్తు అధికారు లు ప్రజాప్రతినిధులకు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని గ్రామాల్లో పెండింగ్ పనులు ఉన్నాయని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి పెండింగ్ లేకుండా పను లు చేయించాలని వైస్ ఎంపీపీ జల వెంకటేష్, రతిరాం తండా గ్రామ సర్పంచ్ బిక్కు నాయక్, మదనదుర్తి సర్పంచ్ కొమ్ము అనిల్ అన్నారు. పిఆర్ఏ ఈ రాజశేఖ ర్ మాట్లాడుతూ ఈ మండలానికి నూతనంగా కొన్ని గ్రామపంచాయతీ బిల్డింగ్ మంజూర అయ్యాయన్నారు. జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కకు మట్టి కొట్టుకుపోయి గుం తలు ఏర్పాటు ని ఆర్ఆర్పీ అధికారులు పరిశీలించి పనులు చేయించేందుకు కృషి చేయాలన్నారు. పిఆర్ఆర్ అండ్ బి రోడ్లు అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయని, అధికారులు పరిశీలించి మరమత్తు చేపట్టేందుకు కృషి చేయాలన్నారు. వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ మాట్లాడుతూ మండల పరిషత్తు నిధులు ఏ సంవత్స రానికి ఎంత వచ్చాయి..? ఎంత ఖర్చు పెట్టారు..? ఇంకా ఎంత నిల్వ ఉన్నాయని అన్నారు. ఎంపీటీసీగా గెలిచి నాలుగు సంవత్సరాలు అయినా మాకు నిధులు లేక ఉత్సా విగ్రహం లెక్క ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు అడిగే వాటికి సమాధానం చెప్పలేకపోతున్నామని మాకు తక్షణమే మండల పరిషత్తు గాని, పై ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ నిధుల నుండి ఆయా గ్రామాల ఎంపీటీసీలకు కొంత నిధి ఇవ్వాలని నిండు సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జిల్లా వెంకటేష్ ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ కోడి చింతల రాజు, పిఏసిఎస్ చైర్మన్లు సోమేశ్వర రావు, గుండా వెంకన్న, అధికారులు డాక్టర్ వంశీకృష్ణ, రాజశేఖర్, మల్లీశ్వరి, భార్గవి, అధికారులు పాల్గొన్నారు.

కర్ర యాదవరెడ్డికి గౌరవ డాక్టరేట్

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేటకు చెందిన ప్రముఖ రైల్వే కార్మికోద్యమ నేత, సామాజిక కార్యకర్త కర్ర యాదవరెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. కార్మికుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోరకు అలుపెరుగని పోరాటం చేసి, వేలాదిమంది బాలకార్మికులను పాఠశాలల్లో చేర్పించి, మూఢనమ్మకాల నిర్మూలన కోసం వందలాది గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టిన యాదవరెడ్డికి రాజస్తాన్ రాష్ట్రంలోని సన్ రైజ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ మేరకు గోవాలో సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో తన సతీమణితో కలిసి ఆయన అవార్డును అతిథుల చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ తన జీవితంలో గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడం సంతోషంగా ఉందని, దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.



సీఎం కేసీఆర్‌ను కలిసిన చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హన్మకొండ

తనపై నమ్మకంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి ప్రకటించడం పట్ల కతజ్ఞతతో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కె.చంద్రశేఖర్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు.



కుల విభేద సమస్యను పరిష్కరించిన సీఐ

నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని బంధంపల్లి గ్రామంలోని హరిజన కాలనీలో కొందరు వ్యక్తుల మధ్య ఏర్పడిన కుల విభేద సమస్యను దుగ్గొండి సీఐ కిషన్ ప్రత్యేక చొరచూపి సోమవారం పరిష్కరించారు. సంవత్సర కాలంగా నడుస్తున్న కుల విభేదాల గూర్చి సంబంధిత కుటుంబం నర్సంపేట ఏసీపి తిరుమల్ ను ఆశ్రయించారు. స్పందించిన ఆయన ఇట్టి సంఘటనపై విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించాలని సిఐని ఆదేశించారు. ఏసీపీ ఆదేశాల మేరకు బంధంపల్లి గ్రామానికి సిఐ విచ్చేసి, కాలనీవాసులను సమావేశపరిచి కుల విభేదాలపై అవగాహన కల్పించారు. కులపరంగా కుటుంబాలను పక్కన పెట్టడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కుల పెద్దలు యువకులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్, స్థానిక సర్పంచ్ అంకిల సునీత, ఎంపీటీసీ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి మాందారిపేటకు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు పక్కన ఉన్న 6 మీటర్ల పొడవు గల విద్యుత్ స్తంభాలను తొలగించి, 9.1 మీటర్ల పొడవు గల స్తంభాలను వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజ్ కుమార్ తెలిపారు. చిన్న విద్యుత్ స్తంభాలతో భారీ వాహనాలు వెళ్లినప్పుడు విద్యుత్ సరఫరా లో తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని, దానిని గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి స్థానంలో 9.1 మీటర్ల నిడివి గల విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విష్ణు, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

దళిత బంధుకు దరఖాస్తు చేసుకోవాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలకు చెందిన షెడ్యూల్ కులానికి చెందిన వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100శాతం సబ్సిడీతో రూ.10 లక్షలు అందజేస్తున్న దళితబంధు పథకానికి 18 నుండి 60ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. ఆధార్ కార్డు కలిగి ఉండి, ఓటర్ కార్డు కలిగి ఉండాలని, తహసిల్దార్ కార్యాలయం నుండి కుల ధృవీకరణ పత్రం, రూ.1.50 లక్షలలోపు ఆదాయ ధృవీకరణపత్రం కలిగి ఉండాలని, కుటుంబంలో ఎవ్వరికి ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండరాదని తెలియజేశారు. పైన తెలిపిన అర్హతలు కలిగిన ఎస్సీ కులానికి చెందినవారు ధ్రువీకరణ పత్రాలను జతచేస్తూ వ్యాపార నిమిత్తం ఏ యూనిట్ పెట్టుకుంటారో తెలుపుతూ ఈనెల 24 నుండి సెప్టెంబర్ 10 వరకు దళిత బంధు దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఎంపిడిఓ తెలిపారు. ఈ పథకానికి అర్హులైన దళితులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

జంగాకు మద్దతుగా ఇంటింటా మహిళల ప్రచారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వచ్చే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేత, ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని గెలిపించడమే ధ్యేయంగా మహిళలు ముందుకు వస్తున్నారు. సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో 4వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మధ్యలో శోభారాణి నేతృత్వంలో 4వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ రేపల్లె రంగనాథ్ ఆధ్వర్యంలో మహిళలు సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను పంచుతూ డోర్‌స్టిక్కర్లను అంటిస్తూ ముందుకుసాగారు. ప్రధానంగా మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను త్వరలో నిర్వహించాబోయే ప్రియాంక గాంధీ మహిళా డిక్లరేషన్ గురించి, చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చేఎన్నికల్లో వరంగల్ పశ్చిమలో జంగా రాఘవరెడ్డిని గెలిపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా ఒక నాయకుడి గెలుపు ఓటములు మహిళలతోనే సాధ్యమవుతుందని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గండ్ర పేరు ఖరారుతో నాయకుల సంబరాలు

నవతెలంగాణ-శాయంపేట



బిఆర్ఎస్ పార్టీ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థులను ఖరారు చేస్తూ వి డుదల చేసిన తొలి జాబితాలో భూపాలపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పేరు ప్రకటించడంపై హర్షంవ్యక్తం చేస్తూ పార్టీ మండల నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోనే అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేను గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కందగట్ల రవి, అరికిళ్ళ ప్రసాద్, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఎంపిటిసి లు బాసాని చంద్ర ప్రకాష్, మేకల శ్రీనివాస్, నాయకులు రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, గోలి మహేందర్ రెడ్డి, పరమేష్, శంకరాచారి, సదయ్య, భాస్కర్, సుమన్, కార్తీక్, శ్యాంసుందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, మోహన్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల పంచమి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో సోమవారం నాగేంద్ర స్వామి ఆలయాలలో నాగుల పంచమి వేడుకలను మహిళలు అత్యంత భక్తితో ఘనంగా జరుపుకున్నారు. పుట్టలో పాలుపోసి చల్లంగా చూడాలని వేడుకున్నారు. తహరాపూర్ లోని నాగేంద్రస్వామి ఆలయంలో పుట్టను వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేకపూజలు చేసి పుట్టలో పాలు పోశారు. శ్రీశివ మార్కండేయ, మత్స్యగిరి స్వామి ఆలయ ఆవరణలో గల నాగేంద్రస్వామి ఆలయాలలో అర్చకులు మార్త రాజకుమార్, అరుట్ల కష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తల్లిదండ్రులు తమ పిల్లలకు చిరుధాన్యాల (మిల్లెట్స్)తో తయారుచేసిన ఆహార పదార్థాలను అందించాలని, తద్వారా వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కరీంనగర్ పోలీస్‌శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ సుంకర శ్రీనివాస్ తెలిపారు. ప్రగళ్లపాటి ప్రకాశంఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు(మిల్లెట్స్)-ప్రయోజనాలు' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ 4వ డివిజన్ పరిధి రెడ్డికాలనీలోని వికాస్‌మాస్టర్జీ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ నేటితరం పిల్లల్లో అనేక మంది ఊబకాయంతో పాటు బీపీ, షుగర్‌వ్యాధుల బారినపడుతున్నారని చెప్పారు. అందుకు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడమే కారణమని వివరించారు. కార్యక్రమంలో ప్రగళ్లపాటి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజకుమార్, బాధ్యులు రేవతి, భూపాలపల్లి పోలీస్ అధికారి ఆర్.రమేష్, డీఎస్పీ విజయకుమార్, సింగరేణి రిటైర్డ్ ఈఈ ప్రభాకర్ రావు, రిటైర్డ్‌డీఎఫ్‌ఓ పురుషోత్తం, పర్యావరణ శాస్త్రవేత్త రవిబాబు, నారాయణ గిరి రాజు, కక్కెర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ పరిధి వెస్ట్ భీమారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ కోర్సులలో మిగిలిన సీట్ల ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎ.హేమలత తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోపు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ కోర్సుల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గడువులోపు అర్హులైన బాలికలు స్వయంగా కళాశాలకు వచ్చి అడ్మిషన్ తీసుకోవచ్చని ఆమె తెలిపారు.

నర్సింగ్‌హోం స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు



నవతెలంగాణ-మట్టెవాడ

జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని స్కానింగ్ సెంటర్‌లను, నర్సింగ్‌హోంలను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యాకుబ్ పాషా నేతృత్వంలో సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులతో మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డఎవరైనా సమానంగా ఆదరించాలని, స్కానింగ్‌సెంటర్‌లు, నర్సింగ్ హోం లకు వచ్చే గర్భిణీలకు వారి బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని అలాగే గర్భిణీ స్త్రీ పూర్తి వివరాలను తప్పని సరిగా నమోదు చేయాలని సూచించారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ చేసిన, రికార్డులను సరియైన విధంగా మైంటైన్ చేయకున్నా చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా అటువంటి స్కానింగ్ సెంటర్‌లను మూసి వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీలకు స్కానింగ్ చేయునపుడు అనుమతించిన డాక్టర్లు మాత్రమే చేయాలని ఎంతమంది గర్భిణీలకు స్కానింగ్ పరీక్షలు జరపడం జరిగిందో అ వివరాలు ఫారం-ఎఫ్‌లో పొందుపరిచి అదే రోజు ఆన్లైన్ చేసి ప్రతీనెలా 5లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్లు ఖచ్చితంగా లింగనిర్ధారణ పరీక్షలు చేయమని టోల్ ఫ్రీ నెంబర్ కలిగి ఉన్న బోర్డులను స్కానింగ్ రూమ్‌లో విజిటర్ కూర్చునే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని, అలాగే పీసీ, పీఎన్‌డీటీ చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియ చేయాలన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా మాస్‌మీడియా అధికారి వేముల అశోక్ రెడ్డి, సిహెచ్‌ఓ టి.మాధవరెడ్డి పాల్గొన్నారు..

కేఎంసీ ముందు ఏఎన్‌ఎంల ధర్నా, రాస్తారోకో



నవతెలంగాణ-మట్టెవాడ

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎం లందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా సమ్మెలో ఉన్న ఏఎన్‌ఎంలు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో సోమవారం చంటి బిడ్డలతో రోడ్ ఎక్కారు. వరంగల్లోని కాకతీయ మెడికల్ కళాశాల ముందు ప్రధాన దారిలో సుమారు అరగంట పాటు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం క్రమబద్ధీకరించడం లేదని, జీతాలు పెంచడం లేదని, ప్రసూతిసెలవులు, అలవెన్స్ లో, టిఎ,డిఎలు ఇవ్వడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజల ప్రాణాలను కాపాడిన మేము మా ప్రాణాలను సైతం లెక్కచేయక రోడ్డున పడ్డామని, ప్రాణాలు ఇచ్చేందుకు కూడా సిద్ధమని ఈ సందర్భంగా ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా ఇప్పటికైనా సర్వీసులను రెగ్యులర్ చేసి, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఆందోళన మరింత తీవ్రం చేసి న్యాయమైన మా హక్కులను సాధించుకుంటామని తెలిపారు. ఏఎన్‌ఎం లను రెగ్యులర్ చేయాలని,కనీస వేతనాలు ఇవ్వాలంటూ అనేకమార్లు అధికారులకు ,ప్రజాప్రతిలకు అనేకరూపాల్లో అనేక సందర్భాల్లో వినతిపత్రంఇచ్చామన్నారు. దీనిపై ఎవరుకూడా స్పందించక పోవడంతోనే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి ఏడురోజులపాటు సమ్మె చేస్తున్నామని కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలతోపాటు భవిష్యత్తులో రెగ్యులర్‌ఉద్యోగులు కూడా ఈసమ్మెలో పాల్గొంటారనీ చెప్పారు. న్యాయమైన డిమాండ్ నెరవేర్చకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం కిషన్, నాయకులు ప్రభావతి, సరోజ, నర్మదా, మాధవి, స్వరూప,లక్ష్మీ, అనిత, భారతి పాల్గొన్నారు.

భారీగా స్తంభించిన ట్రాఫిక్-పోలీసులతో ఏఎన్‌ఎంల వాగ్వాదం

రెండో ఏఎన్‌ఎంలపై కేసీఆర్ సవతితల్లి ప్రేమ సరికాదు

హనుమకొండ : రెండో ఏఎన్‌ఎంలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని వారిపై కేసీఆర్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ రెండవ ఏఎన్‌ఎం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు గోపు సుజాత అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కుటుంబ పోషణ కష్టం అయినప్పటికీ,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలోగాని, రాష్ట్రానికి అవార్డులు తీసుకురావడంలో గాని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏఎన్‌ఎంల పాత్ర అత్యంత కీలకమైందని వారు అన్నారు. రెండవ ఏఎన్‌ఎం లను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఏకశిలా పార్కు వద్ద ఆరోవ రోజు సమ్మె కొనసాగుతుంది ఆరవ రోజు సమ్మె ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏఎన్‌ఎంలను అందరిని ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్‌ఎంలు కొంగర సాలమ్మ, చంద్రకళ, లలిత నాగలక్ష్మి, రజిత, శ్వేత ,సుజాత, జ్యోతి, కరుణ, లలిత జిల్లాలోని రెండవ ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్‌కే బీఆర్ఎస్ తూర్పుటిక్కెట్ ... వీడిన ఉత్కంఠత

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కు టికెట్ కోసం ఎన్నో రోజుల నుండి ఉత్కంఠతో ఎదురుచూస్తున్న నాయకుల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు వివిధ నియోజకవర్గాల్లో అభ్యర్థులకు టికెట్ ఖరారు చేశారు అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నరేందర్ కు టికెట్ దక్కడం తో టిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మరోమారు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కే.టీఆర్ లు చేసిన మేలును మర్చిపోను అని ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ చెప్పారు.జిల్లా మంత్రు లు,నియోజక వర్గనాయకులకు,ఛైర్మన్లు,మేయర్, ఇతర ప్రజా ప్రతినిదులు,కార్పోరేటర్లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలకు కతజ్ఞతలు తెలిపారు. ఒక సామాన్యుడైన ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ రెండు సార్లు అర్బన్ అద్యక్షుడిగా,మేయర్ గా,రెండుమార్లు ఎమ్మెల్యేగా అవకాశం రావడం గమనార్హం.తూర్పు నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజలకు అందించడంతో, పాటు నగరం లో జరుగుతున్న పలు అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని,మరొక మారు బీ అర్ ఎస్ టిక్కెట్ దక్కడం ఎట్టకేలకు తూర్పులో బీ అర్ ఎస్ జెండా ను ఎగురవెయ్యడం ఖాయమని తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,బీ అర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సబరాలు జరుపుకుంటున్నారు. ఏది ఏమైనా ఇదే విధంగా సమిష్టిగా ఉంటే బీ అర్ ఎస్ జెండా ఎగర వేస్తామని బీ అర్ ఎస్ నాయకులు బలంగా చెప్పుతున్నారు.



టికెట్ కేటాయించినందుకు కేసీఆర్‌కు రుణపడి ఉంటా : గండ్ర



నవతెలంగాణ-శాయంపేట

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమవారం ప్రకటించిన తొలిజాబితాలో తనపేరు ప్రకటించినందుకు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో సోమవారం రాత్రి పల్లెనిద్ర చేయడానికి వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గ్రామానికి చేరుకోగా స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళు, మహిళల కోలాటాలు, డిజే సౌండ్స్, బాణాసంచాల నడుమగ్రామంలోని ప్ర ధాన వీధులగుండా ర్యాలీ కొనసాగగా, గండ్ర దంప తులు గ్రామస్తులను పలకరిస్తూ ముందుకు సాగారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్‌లో వర్గ విభేదాలు లేవని, అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. సీఎం కేసీఆర్ హయాంలోనే నిరుపేదలకోసం సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అతిత్వరలో ఇల్లులేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం, నిరుపేదలకు బీసీ కార్పొరేషన్ రుణాలు, అర్హులకు దళితబంధు పథకాన్ని అందిస్తామన్నారు. కార్యకర్త లందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ రాబోయే ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తామని దీమా వ్యక్తం చేశారు.

అనంతరం స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఇంట్లో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్‌ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి గొప్ప పారిశ్రామిక వేత్తగా రాణించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి గొప్ప పారిశ్రామిక వేత్తగా రాణించాలని ఇండియన్ ఏజెన్సీస్ వరంగల్ మేనేజింగ్ డైరెక్టర్ నేరెళ్ల నవీన్‌చంద్ర అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పారిశ్రామిక వేత్తల దినోత్సవాన్ని కిట్స్ క్యాంపస్ సిల్వర్ జూబ్లీ సెమినార్ హాలులో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలో అందుబాటులో ఉన్నవనరులను వ్యాపారంగా మార్చడానికి, ఇంజనీరింగ్ డొమైన్స్‌లో ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగ్‌లో అవకాశాలను గుర్తించడాన్ని హైలైట్ చేశారు. మంచి పారిశ్రామికవేత్తల కోసం పొటెన్షియల్‌ను ఆవిష్కరించడం, సృజనాత్మకతను పెంపొందించడం, దూసుకుపోయే ధైర్యం, మార్పును స్వీకరించడం, నాయకత్వాన్ని రూపొందించడం, పునరుద్ధరణ చేయటం, క్రిటికల్ థింకింగ్, వ్యక్తీకరణ కళ, సమస్య పరిష్కారం, ఆవిష్కరణ, అనుకూలత వంటి ముఖ్యమైన నైపుణ్యాలను గురించి వివరించారు. నెట్‌వర్క్‌లు ఆర్థిక చతురత అందించడం అని, ఈ ఇన్‌స్టిట్యూట్‌లో మంచి ఇంజనీర్‌ను తయారు చేయడానికి ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీలో మంచి జ్ఞానాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్‌కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌లు ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడిలు, డీన్‌లు, సెంటర్ ఫర్ ఐ స్క్వేర్ అర్ఈ-ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, హెడ్, ప్రొఫెసర్ కె.రాజ నరేందర్‌రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి.ప్రభాకరాచారి, కోఆర్డినేటర్ ఇడిసి డాక్టర్ బి.జగదీష్ కుమార్, ఐఐసి ప్రెసిడెంట్ డాక్టర్ యస్.సునీల్, ప్రతాప్ రెడ్డి, ప్రొఫెసర్ సివిల్ విభాగాధిపతి డాక్టర్ యం.శ్రీకాంత్, ఇడీసీ కన్వీనర్ కె.కిషోర్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ ఈ.కళ్యాణ్‌రావు, అధ్యాపకులు, 300 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం

నవతెలంగాణ-మట్టెవాడ



తూర్పు నియోజకవర్గంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు సేవ చేసిన తనకు మరోసారి అవకాశం కల్పించి అసెంబ్లీ బరిలోకి దిగే బారాస ఎమ్మెల్యేల అభ్యర్థుల ప్రథమ జాబితాలో తన పేరు ప్రకటించిన సీఎం కేసీఆర్‌కి రుణపడి ఉంటానని ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తూర్పు నియోజకవర్గన్నీ మరింత అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వరంగల్ తూర్పు నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే నరేందర్ కి రెండో సారి అవకాశం రావడంతో శివనగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కార్యకర్తలతో కలిసి సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సతీమణి వాణిరాబోయే ఎన్నికలలో విజయం వరించాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే నుదుట వీర తిలకం దిద్ది శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా జిల్లాలోని మంత్రులు, నియోజకవర్గంలోనీ నాయకులు, చైర్మన్లు, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ డీలర్‌పై 6 ఏ కేసు నమోదు

మరో డీలర్‌కు రేషన్ ఇంచార్జ్‌గా బాధ్యతలు : డీటీ

'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వం సబ్సిడీపై అందజేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా రేషన్ డీలర్ సొంత ఇంట్లో నిల్వచేసుకున్న విషయంపై విచారణ జరిపి, డీలర్ కందగట్ల తేజవతిపై చర్యలు తీసుకుంటూ 6ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. 27 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సీజ్, సివిల్ సప్లై అధికారులకు సమాచారం' అనే కథనాన్ని 'నవతెలంగాణ'లో ప్రచురిచితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన సివిల్ సప్లై డిటి సత్యనారాయణ సోమవారం సందర్శించి రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన గదిని సీజ్ తొలగించి పరిశీలించారు. సీజ్ చేసిన బియ్యాన్ని సమీపంలోని మరోరేషన్ డీలర్ బాపురావుకు అప్పగించి, ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. పోస్ట్ ఆఫీస్ వద్ద రేషన్ బియ్యాన్ని తీసుకోవడానికి ఫోర్టబిలిటీ సౌకర్యం ఉందని, ఆహార భద్రత కార్డుదారులు ఏ రేషన్ షాప్‌లోనైనా రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చని గోడపత్రిక అతికించారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సివిల్ సప్లై డిటి సత్యనారాయణ హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ శరత్ కుమార్, రేషన్‌డీలర్ల సంఘం మండలఅధ్యక్షుడు సామల మల్లయ్య పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థుల తరలింపు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులను సోమవారం రెండు ఆర్టీసీ బస్సుల్లో భూపాలపల్లి డిగ్రీ కళాశాల ప్రాంగణానికి తరలించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి తెలిపారు. గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 10 వ తరగతి వరకు 440 మంది విద్యార్థులు ఉండగా, ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 100 మంది ఉన్నారు. మొత్తంగా 550 మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులందరికీ సరిపడ వసతి సరిగా లేకపోవడం, అదనపు 8 తరగతి గదులకు కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం, ఆ నిధులతో పనులు ప్రారంభం కానుండడంతో, ఇంటర్ విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా భూపాలపల్లి డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని 4 గదులను అధికారులతో మంజూరు చేయించుకొని, 100మంది ఇంటర్ విద్యార్థులను రెండు ఆర్టీసీ బస్సులలో తరలించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 8 గదులు పునర్నిర్మాణం అయ్యాక విద్యార్థులను తిరిగి తమ పాఠశాల ప్రాంగణంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులు వెళ్లిపోవడంతో పాఠశాలలో చదువుతున్న 450 మంది పాఠశాల విద్యార్థులకు సదుపాయమైన వసతులు సమకూరడంతో వారి కష్టాలు తొలగిపోనున్నాయి.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రభుత్వం తలపెట్టిన మధ్యాహ్న భోజన పథకం పూర్తిగా అమలు జరగడానికి తాజా కూరగాయలతో రుచికరమైన వంటలతో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంట కార్మికులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన చీరలను సోమవారం కార్పొరేటర్ మరుపల్ల రవి అందించారు. మధ్యాహ్న భోజన పథకంలో వంట కార్మికులకు గతంలో గౌరవ వేతనంకింద వెయ్యి రూపాయలు ఇచ్చేడి వారని ప్రస్తుతం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రూ.3వేలు ప్రకటించారనిన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దుర్గం రవి, టీచర్లు శోభారాణి, అరుణ్, తరాల రాజమణి, వంట కార్మికులు ఉన్నారు.

40 డివిజన్లో సంబరాలు

వరంగల్ తూర్పు అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు రెండవసారి ఎమ్మెల్యే తూర్పు అభ్యర్థిగా సీఎం కేసీఆర్ అవకాశం ఇవ్వడంతో 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో డివిజన్లో కార్యకర్తలు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-వర్ధన్నపేట



మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ, కమీషనర్ ఇ.జోనా పరిశీలించారు. వర్ధన్నపేట పురపాలక సంఘానికి టీయూఎఫ్ఐ డీసీ నిధుల నుండి మంజూరైన ధోభీఘాట్లు, వైకుంఠధామాలు, మినీకమ్యూనిటీ హాల్, మున్సిపల్ బిల్డింగ్ పనులను పరిశీలించి సంబంధిత అధికారులను వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంజేపీ విద్యార్థినీలు

నవతెలంగాణ-ఆత్మకూర్



మండలంలోని పెద్దాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే బిసి వెల్ఫర్ పాఠశాల లో చదువుతున్న ముగ్గురు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో చదువుతున్న హాన్సిక,పూజ (10వ తరగతి),అక్షయ (9వ తరగతి) టార్గెట్ బాల్‌లో జిల్లాస్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సోమవారం ప్రిన్సిపల్ స్టెల్లాషారోన్ రోజు తెలిపా రు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఎర్రబెల్లి స్వర్ణను కలిసిన పద్మ

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జన్మదినం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ దంపతులు స్వర్ణకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలకు డ్యూయల్ డెస్కుల పంపిణీ



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని పోగుళ్లపల్లి తండా ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన భూక్య బాలు, ధరావత్ దేవేందర్, అజ్మీరా రాజు, భూక్య ఫుల్ సింగ్, ఆంగోత్ రాజేందర్‌లు కలిసి 30 వేల విలువగల డ్యూయల్ డెస్క్‌లను విద్యార్థుల ఉపయోగార్థం సోమవారం సర్పంచ్ అజ్మీరా మంగమ్మ రవి, మండల నోడల్ ఆఫీసర్ గుమ్మడి లక్ష్మీ నారాయణ సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. అనంతరం దాతలను ఉపాధ్యాయులు,ప్రజా ప్రతినిధులు కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, సీఎస్ఓ నెల్లుట్ల భాస్కర్, ఎస్ఎంసి చైర్మన్ తేజవత్ కవిత, ప్రధానోపాధ్యాయురాలు ఈక స్వప్న, బానోత్ వెంకన్న, రవీందర్, తిరుపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా పోలీస్ : ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మహబూబాబాద్

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

ఇరుకుగదిలో వీడియో కాన్ఫరెన్స్

ఇబ్బందుల్లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు

నవతెలంగాణ-పాలకుర్తి

హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న నిర్వహించే కోటి వృక్షోత్సవ కార్యక్రమానికి సన్నద్ధం చేసేందుకు జిల్లా ఉన్నత స్థాయి అధికారులు సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఇరుకు గదిలో ఇబ్బందిగా మారింది. సంపద వనాల్లో చెట్లు నాటడం కార్యక్రమంతో పాటు నర్సరీలో చెట్ల వివరాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవో, ఎంపిఓ, ఏపీఓలతోపాటు టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు సుమారు 65 మంది వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ కోసం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గదిఇరుకుగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు అనేక ఇబ్బందులు పడుతూ ఆరుబయటే వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ శాఖ నుండి సుమారు 100 మంది సిబ్బంది ఉన్నప్పటికీ 20 మందికి సరిపడా గదిని వీడియో కాన్ఫరెన్స్ కోసం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయడంపై పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తిప్పలు తప్పలేదు. వీడియో కాన్ఫరెన్సు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం హాలు అణువుగా, విశాలంగా ఉన్నప్పటికీ ఆ హాలును వాడుకోకుండా ఇరుకైన గదిని వాడుకోవడంతో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్కువమంది పాల్గొనే వీడియో కాన్ఫరెన్స్‌కి విశాలమైన హాలును ఏర్పాటు చేసేందుకు జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.

ముత్తిరెడ్డిని మర్చిపోయేంత ఎత్తుకు ఎదిగారా..?

బచ్చన్నపేట మండలం యూత్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ముత్తిరెడ్డిని మర్చిపోయేంత ఎత్తుకు ఎదిగారా అని బచ్చన్నపేట మండలం యూత్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి ఇక్కడి నాయకులపై మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులకు యూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హైదరాబాదులో మంత్రి హరీష్ రావును కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డికి టికెట్ ఇవ్వొద్దంటూ వినతిపత్రం ఇవ్వడంపై బచ్చన్నపేట మండలం యూత్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి ఖండించారు. అధిష్టానం టికెట్టు ఎవరికి నిర్ణయిస్తే వారికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలి కానీ ఒకరికి టికెట్ ఇవ్వద్దు అని లెటర్ ప్యాడ్లు పట్టుకొని హైదరాబాద్ చుట్టూ తిరగడం విడ్డూరం అని అన్నారు. మరి ఆ లెటర్ ప్యాడ్లు ఇచ్చినప్పుడు స్టేట్మెంట్ ఇచ్చినప్పుడు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని ఎక్కడ లేదన్నారు.వీరికి రాజకీయ మనుగడ కల్పించిన వ్యక్తి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని మర్చిపోయారు.ఎక్కడ కూడా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టికెట్ ఇవ్వాలని వీరు ప్రస్తావించినట్టుగా లేదూ మరి ఎమ్మెల్యేకే వెన్నుపోటు పొడుస్తారా మిమ్మల్ని ప్రజాప్రతినిధుల్ని ఇందుకే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బి ఫాం ఇచ్చి నియమించారా అని అన్నారు. రానున్న రోజుల్లో బచ్చన్నపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా వారిని గెలిపించుకోవడానికి మేము ఉంటాం అని అన్నారు.

నాగపంచమి సందర్భంగా నాగదేవతకు పూజలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

నాగ పంచమి సందర్భంగా మండలంలోని శివ భక్త మార్కండేయ దేవాలయంలో నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి గణపురం ఆనంద్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తుల పేరా అర్చనలు నిర్వహించి ఆశీర్వాదాలు అందించారు.భక్తులు గణపురం కవిత, సందేల అమల, భాస్కర్ని సుమలత, గోలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సౌకర్యార్థం బస్ పాస్ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యార్థుల సౌకర్యార్థం డివిజన్ కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆదేశానుసారం ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో బస్‌పాస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతీ ఒక్క కాలేజీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ జానీ, జిల్లా నాయకులు అఖిల్, సిరిల్, బన్నీ, తేజ, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రులుగా చేసిన అభివృద్ధి శూన్యం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఇద్దరూ ఉపముఖ్యంత్రులుగా నియోజక వర్గంలో ప్రాతినిథ్యం వహించిన ఎమ్మెల్సీ కడియం, ఎమ్మెల్యే రాజయ్య ఈప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ వడ్లకొండ పర్శరాములు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ గల నియోజకవర్గంలో దళితుల ఉపాధి కోసం ఒక పరిశ్రమను కూడా నెలకొల్పలేదని అన్నారు. దళితుల ఉపాధి అవకాశాలు గల లెదర్ పార్కును పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్సు డిపో, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వడ్లకొండ యాకయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండల కేంద్రంలో 1989-90 పదో తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులంతా కలిసి సమ్మేళనాన్ని సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరినొకరు గుర్తు తెచ్చుకున్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణగోని రమేష్, నారగోని డిష్ వెంకన్న, రామచంద్రా రెడ్డి, రాజశేఖర్, రేణుకా, ఉమా, దేవి మంజుల, సునీత, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్స్ షాపుల్లో వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.రాకేష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా డీలర్లు ఫర్టిలైజర్స్‌ని ఎక్కడ కొనుగోలు చేశారు. సంబంధిత పత్రాలు, ఇన్వాయిసులు, స్టాక్ రిజిస్టర్లు మరియు బిల్‌బుక్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏవో రాకేష్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నిబంధనలను పాటించకుంటే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫర్టిలైజర్ డీలర్లు అందరూ అధికత డీలర్ల వద్ద (సెంట్రల్ లైసెన్స్ ఉన్న హెూల్‌సేల్ డీలర్ల వద్ద)/నేరుగా కంపెనీ వద్ద మాత్రమే ఫర్టిలైజర్‌లను కొనుగోలు చేయాలన్నారు. సూచనలను అధిగమించిన డీలర్ల వివరాలను పై అధికారులకు సమర్పించి వారి యొక్క లైసెన్స్ సస్పెండ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

నవతెలంగాణ-గూడూరు

సీజనల్ వ్యాధుల నివారణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు హెూమియోపతి వైద్యశాలు రజిత అవగాహన కల్పించారు. సోమవారం బోద్దుగొండ గ్రామంలోని రైతు వేదికలో జరిగిన అవగాహన సదస్సులో ఈ సీజనల్ వ్యాధుల నివారణ కళ్ళ కళకలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన పెంపొందించారు.పొద్దువంచ ప్రాథమిక పాఠశాలలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల టీం అంగన్వాడి సూపర్వైజర్ కళా వతి, హెూమియో శాఖ సిబ్బంది సంజీవరావు పాల్గొన్నారు.

కల్లుగీత కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గీత కార్మికునికి కల్లుగీత కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయాన్ని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్, కమ్మగాని రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు మూల మహేష్ గౌడ్ సోమవారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గాదగాని యాకయ్య రోజు వారి వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడంతో బలమైన గాయాలయ్యాయని తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయంగా 15000 రూపాయలు అందజేశారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్ అధ్యక్షులు, రాష్ట్ర సీఎం కేసీఆర్ రాబోవు-23 శాసన సభ ఎన్నికల దృష్ట్యా అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా కడియం శ్రీహరి పేరును ప్రకటించగా సోమవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహానికి దండా వేసి ర్యాలీగా అంబేద్కర్‌కి పూలమాల వేసి చౌరస్తాలో బాణసంచి పేల్చి సీట్లు పంపిణీ చేశారు.

జఫర్‌గఢ్ : సీఎం కేసీఆర్ అసెంబ్లీ సీట్ల టికెట్లు సోమవారం ప్రకటించడంతో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం శ్రీహరిని టికెట్ ప్రకటించడంతో సోమవారం మండల కేంద్రంలో కడియం అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్న బ్రహ్మరెడ్డి, రాజేష్ నాయక్, అయోధ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం శుభదాయకం అన్నారు. కడియం శ్రీహరి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కంటే స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలుపుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గూడూరు : సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ అభ్యర్థుల పేర్లు ప్రకటనలో మూడవసారి మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అవకాశం కల్పిస్తూ ప్రకటన చేయడంతో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వై.వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ సెంటర్లో నేషనల్ హైవే 365 రోడ్డుపై బిఆర్ఎస్ శ్రేణులు భారీ మొత్తంలో బాలసంచా సీట్ల పంపిణీ చేసుకున్నారు భారీ మెజార్టీతో గెలిపిస్తామని టిఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి ఖాసీం, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్,సీనియర్ నాయకులు కటార్ సింగ్, చిదురు వెంకన్న, సంపత్ రావు, సమ్మక్క, నరసింహ నాయక్, రహీం, హరీష్, నవీన్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థుల పేర్లను వెల్లడించడంతో డోర్నకల్ నియోజకవర్గ అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు సీటు ఖరారు కావడంతో, ముఖ్యమంత్రి ప్రకటనతో మండల కేంద్రంలోని సోమవార బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంసింగ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో కలిసి బాణసంచా పేల్చిసంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు పర్యాయాలుగా నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా ఉండీ ఎనలేని సేవలు అందించిన నాయకుడు రెడ్యానాయక్ అని అన్నారు. ఎనిమిదవ సారిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చారని సందర్భంగా ఆయన అన్నారు. ఎమ్మెల్యే గెలుపు శాయ శక్తుల ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దారాసింగ్, మూల మురళీధర్ రెడ్డి, మన్నె చెన్నయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, సర్పంచ్ కొమ్ము మల్లయ్య, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుండి మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లి శ్రీరాములు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బాదావతు సురేష్, నాయకులు యాదగిరి, శివయ్య, శ్రీకాంత్, ప్రవీణ్,సత్యనారాయణ,రాము, అబ్బాస్, యాకూబ్ జానీ, యాకూబ్,ముస్తఫా, శ్రీరాం నాగన్న, శ్రీను, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

బయ్యారం : సీఎం కేసీఆర్ ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్‌కు మరొకసారి శాసన సభ కోసం పోటీ చేయడం కోసం టికెట్ ఇవ్వడం జరిగిందని, ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాత గణేష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకోవడం, కొత్తపేటలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద పూజలు చేసి కొబ్బరికాయలు సమర్పించుకోవడం, సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తాత గణేష్ మాట్లాడుతూ ఎన్ని వ్యతిరేక శక్తులు అడ్డుకున్న దాన్ని పక్కనపెట్టి హరిప్రియకు చేసినటు వంటి అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి టికెట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అందరం ఎమ్మెల్యేను ఆశీర్వదించి ఇల్లందు గడ్డగా హరిప్రియ అడ్డగా నిలపాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు రేఖ ఉప్పలయ్య, ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగుల ఐలయ్య, భానోత్ శ్రీను నాయక్, ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి, సర్పంచ్ కోటమ్మ, మండల యూత్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మండల ప్రచార కార్యదర్శి యూత్ ఉపాధ్యక్షులు రేపాకుల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు తునికిపాటి నాగేందర్, నాయకులు చాపల వెంకన్న, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మహబూబాబాద్ నియోజకవర్గానికి బిఆర్ఎస్ అభ్యర్థిగా భానోతు శంకర్ నాయక్ కేసిఆర్ టికెట్ ప్రకటించడం పట్ల హర్ష వ్యక్తం ప్రకటించినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపరుపాటి వెంకటరెడ్డి, జెడ్పిటిసి మేక పోతుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు కాచి మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గానికి మూడవ సారి టిక్కెట్ ఇచ్చి ఆశీర్వదించినందుకు కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శంకర్ నాయక్ నిరంతరం నియోజకవర్గంలో ఉండి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశాడన్నారు. ఆయనకు కెసిఆర్ టికెట్ ప్రకటించడం పట్ల గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బీరవెల్లి యాదగిరి రెడ్డి, బొల్లెపల్లి శ్రీనివాస్, బొమ్మెర అశోక్ గౌడ్, ఎంపీటీసీ వాణి శ్రీనివాస్, జగన్ పిఎసిఎస్ చైర్మన్లు గుండా వెంకన్న, దేవేందర్‌రావు, నాయకులు పులి రామచంద్రు, యాసం రమేష్, ఆకుల జగ్గయ్య, బిక్కు నాయక్, పాశం రమేష్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి ఎడ్ల మహేష్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు రైతు కమిటీ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గార్ల : త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే హరిప్రియకు మరల టికెట్ కేటాయించడం పట్ల మండల టిఆర్ఎస్ శ్రేణులు హర్ష వ్యక్తం చేస్తూ సోమవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో బాణ సంచాలు కాల్చి, స్వీట్లు పంచుకొని ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గాన్ని, గార్ల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు సీఎం కేసీఆర్ మరలా పార్టీ తరపున పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తూ టిక్కెట్ కేటాయించడం అభినందనీయమని సీఎం కేసీఆర్ కు,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యేగా హరిప్రియని రెండోసారి గెలిపించుకునేందుకు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు అహర్నిశలు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడ్ శివాజీ చౌవాన్, సర్పంచ్‌లు అజ్మీర బన్సిలాల్, బి.మోతీలాల్,ఎంపిటిసి శీలం శెట్టి రమేష్, కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్,నాయకులు పి.రాధాకృష్ణ, మీగడ శ్రీనివాస్,ఎల్.ఉమేష్,ఎన్.నరసింహ, జి.హరికిషన్,బి.లక్ష్మారెడ్డి, వి.వెంకటేశ్వర్లు, ముల్కనూరు, మర్రిగూడెం పంచాయితీల సర్పంచ్‌లు వట్టం జానాకిరాణి,భూక్య బుజ్జీ అధ్వర్యంలో స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

పాలకుర్తి : బిఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితాలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభ్యర్థితో ఉండడంతో సోమవారం బిఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో బాణాసంచా కాల్చుతూ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేట నియోజకవర్గంలో మూడుసార్లు, పాలకుర్తి నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారని ఒక మారు ఎంపీగా విజయం సాధించారని తెలిపారు. రెండు నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు పట్టం కట్టారని, వరుస విజయాలతో సీఎం కేసీఆర్ మంత్రివర్గంలో ప్రాధాన్యత గల పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల శాఖను అప్పగించారని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమంలో పెద్దపీట వేసి రాష్ట్రానికే పాలకుర్తి ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేశాడని తెలిపారు. మచ్చలేని నాయకునిగా ఉన్న మంత్రి ఎర్రబెల్లికి ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితాలో సీఎం కేసీఆర్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్టును మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బస్టాండ్ నుంచి మొదలు శివునిపల్లి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, టపాసులుకాలుస్తూ ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బెలిదే వెంకన్న, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, నాగరబోయిన యాదగిరి, రాపోలు మధుసూదన్ రెడ్డి, రజాక్, కోతి రాములు, ప్రభాకర్, పెసరు సారయ్య, స్వామి నాయక్, మాజీ ఎంపీటీసీ డా. జైహింద్ రాజు, గోనెల వెంకన్న, జీడి రమేష్, పోగుల సుధాకర్, ఇసాక్, నరేందర్, ఐలోని సుధాకర్, సానాది రాజు, చాడ రాజ్ కుమార్, భూక్య స్వామి నాయక్, జాకబ్, నీల సోమన్న, అన్నేపు ఐలయ్య, రాజేష్, వినయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కురవి : డోర్నకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కే మరోసారి టికెట్ ఛాన్స్ దక్కింది. డోర్నకల్ నియోజకవర్గంలో ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం మంత్రిగా పనిచేసి, డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటగా మారు పేరున్న రెడ్యానాయక్ కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో బిఆర్ఎస్ గూటికి చేరిన నాటి నుండి రెడ్యా నాయక్‌పై ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటమి చెందిన తాజా మంత్రి సత్యవతి రాథోడ్ , ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఇరువురి వర్గీయుల మధ్య పార్టీలో లోపల గ్రూప్ వార్‌లు జరుగుతూనే ఉన్నాయి. సత్యవతి రాథోడ్‌కు మంత్రి పదవి దక్కడం, నియోజకవర్గంలో పాటు జిల్లాలో పార్టీ ముఖ్య నాయకులతో బలమైన క్యాడర్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు రాష్ట్ర గులాబి బాసులకు అత్యంత నమ్మకస్తురాలుగా ఉంటూ కేసిఆర్ మాటే వేద వాక్కుగా పనిచేస్తూ వస్తున్నారు. సత్యవతి రాథోడ్ గతంలో ఎమ్మెల్యేగా నిలబడే టికెట్ అవకాశం తనకు నాయకత్వం కల్పిస్తే తాను డోర్నకల్ నుండే పోటీ చేస్తాననీ పత్రికా సుముఖంగా ప్రకటించడం నాటి నుండి నిన్నటి వరకు డోర్నకల్ బిఆర్ఎస్ టికెట్ సత్యవాతి రాథోడ్‌కు వచ్చే ఛాన్స్ ఉండొచ్చని,గత కొంతకాలంగా కొంతమంది ముఖ్య అనుచరులతో పాటు ముఖ్యనేతల్లో కూడా ఈ మాట చాటుగా గుప్పు మని నియోజకవర్గంలో చక్కర్లు కొట్టింది.అంతేకాకుండా మరీ కొంతమంది పార్టీ శ్రేణులైతే మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితకే డోర్నకల్ టికెట్ దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని కొంతమంది సీనియర్ పార్టీ నాయకులు బాహాటంగానే ప్రచారం జోరుగా చేశారు. దీంతో పార్టీ క్యాడర్లో కొంత నిరాశ నిసహ ఏర్పడినప్పటికీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్న పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నియోజకవర్గ గెలుపుకై కృషి చేస్తామని నాయకులు చెప్పుకొచ్చారు. డోర్నకల్ టికెట్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కే కన్ఫామ్ కావడంతో ఆయా పార్టీ శ్రేణులు, నాయకులు మండల కేంద్రంలోని ఆలయ సెంటర్లో టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. జై కేసీఆర్, జై రెడ్యా నాయక్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోటలాలయ్య, బజ్జూరి పిచ్చి రెడ్డి, ముండ్ల రమేష్, రవి నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

కొత్తగూడ : రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థులలో భాగంగా ములుగు నియోజకవర్గ అభ్యర్థిగా బడే నాగజ్యోతిని ప్రకటించడంతో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతూ ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పట్టిస్తూ సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ సీట్లకు గాను 115 సీట్లకు అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్షాలు తలలు పట్టుకునేలా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ చాణక్య నీతిని కొనియాడారు. ములుగు నియోజకవర్గ గడ్డ పై గులాబీ జెండా ఎగరడమే మా తక్షణ కర్తవ్యమని చెప్పారు. ప్రతి కార్యకర్త బడే నాగజ్యోతి అక్క గెలుపు కోసం సైనికుడిలా మొక్కవోని దీక్షతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు భూక్య సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయి కిరణ్, వేలుబెల్లి ఎంపిటిసి మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, ఎంచగూడెం సర్పంచ్ పులుసం నారాయణ, మండల నాయకులు కాసర్ల సాంబయ్య, గుగులోతు స్వామి నాయక్, ఉల్లెంగుల బాలకోమురు, మాలోత్ నందా, ఆవుల రమేష్, వేయి కండ్ల జితేందర్, రాజేష్, ఇమ్రాన్,నరేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ టిఆర్ఎస్ మానుకోట అసెంబ్లీ టికెట్లు కేసీఆర్ కేటాయించడం పట్ల సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చెంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకోవడం సంబరాలు జరుపుకోవడం జరిగింది ఇట్టి సందర్భంగా కేసముద్రం మండల బీఆర్ఎస్ పార్టీ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని వ్యతిరేక శక్తులు అడ్డుకున్న దాన్ని పక్కనపెట్టి శంకర్ అన్న చేసినటువంటి అభివద్ధిని చూసి టికెట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రాంమూర్తి మరియు పిఏసియస్ చైర్మన్ దికొండ వెంకన్న అయ్యగారిపెల్లి సర్పంచ్ మామిడి శోభన్ లాలితండా సర్పంచ్ రామన్న ఉపసర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్ గడ్డం వెంకన్న ఇనుగుర్తి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ దార్లభాస్కర్ పింగళి శ్రీనివాస్ పప్పుల వెంకన్న గాడుదుల రాజాలు బూర రజినీకాంత్ బొల్లాకొమురయ్య తమ్మడపెల్లిపవన్ కష్ణ బూరరాజేష్ నాగేల్లీ కిరణ్ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రాజ్ కుమార్ కష్ణమూర్తి కుమారస్వామి పాల్గొన్నారు

నర్సింహుల్‌పేట : డోర్నకల్ సిట్టింగ్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ టికెట్ కేటాయించడంపై ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం సమీపంలో"జై రెడ్యా నాయక్" నినాదాలు చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ డోర్నకల్ నుంచి వరుసగా ఎనిమిదవసారి అసెంబ్లీ బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ నిస్వార్థపరుడు, నిజాయితీపరుడు, ఓటమి ఎరగని నాయకుడిగా డిఎస్ రెడ్యా నాయక్ అని అన్నారు. మరోసారి ఎమ్మెల్యే రెడ్యానాయక్ పై విశ్వాసం ఉంచి టికెట్ కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీతో మళ్లీ అసెంబ్లీకి పంపిస్తామని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తూ కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రవి నాయక్, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు తోట సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు మందుల యాకన్న, బోడపట్ల నరసయ్య ఎంపిటిసిలు అనిల్, మధు రెడ్డి, యూత్ అధ్యక్షుడు సురేష్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మారపంగు వీరన్నవివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రామన్న గౌడ్, వీరు నాయక్,సత్తిరెడ్డి, లింగ నాయక్, శ్రీను నాయక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ : ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మూడోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ టికెట్ కేటాయించడం పట్ల టిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం మధ్యాహ్నం ప్రగతి భవన్లో కేసీఆర్ శంకర్ నాయక్ టికెట్ ప్రకటించగానే మానుకోటలో ఎమ్మెల్యే సతీమణి సీతా మహాలక్ష్మి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు నెహ్రూ సెంటర్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆంఎస్ నాయకులు మారినేని వెంకన్న, మరినేను శ్రీదేవి రఘు, గోగుల రాజు, అనురాధ పాల్గొన్నారు.

మహిళలు, విద్యార్థినిలకు అండగా జిల్లా షీ టీమ్

నవతెలంగాణ-గార్ల

విద్యార్థినులు క్రమశిక్షణ సామర్థ్యంతో పాజిటివ్ ఆలోచనలు కలిగి సమయాన్ని వృథా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని ఎస్సై బానోత్ వెంకన్న అన్నారు.జిల్లా పోలీసు ఉన్నతాధికారుల అదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, మహిళలు మహిళ చట్టాల పట్ల అవగాహన, షీ టీమ్ ఉపయోగాలు, డయల్ 100, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్‌లపై సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగింది. పోలీసులు మహిళలు, పిల్లల భద్రత కోసం నిరంతరం పని చేస్తున్నాయని, మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656935, క్యూ ఆర్ కోడ్ చేయవచ్చని అని ఎలాంటి వేధింపుల కైన ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వేధింపులకు గురైనా అమ్మాయిలు మౌనంగా భరించవద్దని,ధైర్యంగా ముందుకి వచ్చి షీ టీంని సంప్రదించాలని, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్‌ని సంప్రదించాలని కోరారు.విద్యార్థులు,యువతి యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినట్లుగా గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు,డయల్ 100కి సమాచారం అందిస్తే వీలైనంత వరకు మీ డబ్బులు మీకు వస్తాయని చెప్పారు. సదస్సులో ప్రధానోపాధ్యాయురాలు డి కోటేశ్వరి, సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీనివాస్, షీ టీం సిబ్బంది ఏఎస్ఐ ఆనందం, అరుణ,రమేష్ భరోసా లాయర్ సాహిత్య, షేర్ ఎన్జీవో, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే డిగ్రీ కళాశాలలో దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-గూడూరు



మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే మహబూబాబాద్ మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రవేశాల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు 2023-24 విద్యా సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థ సొసైటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల మహబూబాద్ మహిళా కళాశాల ప్రారంభించినట్లు తెలిపారు.

ఈ విద్యా సంవత్సరంలో బిఎ, గ్రూపులో ఈపిహెచ్,బీకాం గ్రూప్లో లో సిఎ, బీఎస్సీ గ్రూపులో ఎంపీసీఎస్, బిఎస్సి గ్రూపులో బిజెడ్సి పై కోర్సులో ప్రవేశాలకు ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏడాది ప్రారంభమయ్యే కళాశాలలో విద్యార్థినీలకు అన్ని సౌకర్యాలు భోజనం హాస్టల్ వసతి నోట్ పుస్తకాలు యూనిఫామ్ ఉచితంగా అందజేయబడునని పేర్కొన్నారు. కావున ఆసక్తిగల విద్యార్థినిలు తాత్కాలికంగా గూడూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో అందజేయాలని సూచించారు. లేదా 9966384839 నెంబర్ సంప్రదించవచ్చునని కళాశాలలో ప్రవేశాలకు చివరి తేదీ ఈ నెల 31 వరకు తీసుకుంటామని ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు.

డ్రా ద్వారా మద్యం షాపులు ఎంపిక

నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని 47 మద్యం షాపులకు బ్రదర్ లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. సోమవారం జనగామ, పట్టణంపెంబర్తి (బి.ఎం.ఆర్) గార్డెన్‌లో 2023-2025 సంవత్సరానికిగాను కలెక్టర్ శివలింగయ్య ప్రక్రియను నిర్వహించారు. జనగామ జిల్లాకు సంబంధించి 47 మద్యం దుకాణాలకు 2492 ధరఖాస్తులు వచ్చాయి. డ్రా ప్రక్రియను ఉదయం 11 గంటల నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలోని 47, 18 షాపులోగాను డ్రా పద్ధతి ద్వారా లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. నిబంధన ప్రకారం మద్యం షాపులను నిర్వహించాన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి సీతారాం, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో ఎక్సైజ్ షాప్‌ల కేటాయింపు...

మహబూబాబాద్ : జిల్లాలో 59 మద్యం షాప్ లకు గాను ఏబీ ఫంక్షన్ హాల్ లో లాటరీ ప్రక్రియ ద్వారా కలెక్టర్ శశాంక పాల్గొని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించి కేటాయింపులు జరిపారు. ముందుగా షాపుల వారీగా దరఖాస్తులు పరిశీలిస్తూ ఎక్సైజ్ శాఖ వారి పద్ధతిలో ప్రత్యక్షంగా దరఖాస్తు దారుల ఎదురుగానే లాటరీ విధానంలో ఎంపిక చేసి ప్రకటించారు. ఈ విధంగా 1 నుండి క్రమ పద్ధతిలో 59 షాపులకు లాటరీ ద్వారా దరఖాస్తు దారులను ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 59 షాపుల గాను 2571 దరఖాస్తులు వచ్చాయి. ఒక మద్యం వ్యాపారి సుమారు 179 దుకాణాలకు దరఖాస్తులు చేసినట్టు అతనికి కేవలం ఒకే ఒక దుకాణం లాటరీలో తగిలినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు కిరణ్ కుమార్, డిఎస్పి సత్యనారాయణ, పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



తల్లిదండ్రులను దైవంగా పూజించాలి

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ కే. జయరాం రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తల్లిదండ్రులను దైవంగా పూజించాలని జయశంకర్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు కే. జయరాం రెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అమృతవర్షిణి అక్షర స్వచ్ఛంధ సేవ సంస్థ (ఓల్డ్ ఏజ్ హెూమ్) లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వృద్ధాప్యంలో వున్నా తల్లి దండ్రులను అనాధలుగా వొదిలేయవద్దని సూచించారు. తల్లిదండ్రుల దీవెన ఉంటేనే పిల్లలు బాగుపడతారని అన్నారు. వృద్ధాశ్రమంలో సేదతీరుతున్న పెద్దలతో జడ్జి ముచ్చటించారు. వారి గాధలను విని వారికి ఓదార్పునిచ్చారు. ప్రభుత్వం తరుపున ఏదైనా సహాయం కావాలంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జయశంకర్ భూపాలపల్లి వారు వయో వృద్ధులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నాదెండ్ల,రామచంద్ర రావు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ మెరుగు రవీందర్, న్యాయవాదులు, వయో వృద్ధులు, సంస్థ సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు పనితీరు మార్చుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలో పనిచేసే కొన్ని శాఖల అధికారుల పనితీరును మార్చుకోవాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని రామకృష్ణాపూర్ టి గ్రామంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం స్థానిక మండల సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. అన్ని శాఖల అధికారులతో మూడు నెలల కాలంలో జరిగిన పను లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండల అభివృద్ధిలో మండల అధికారులందరూ సమన్వయంగా పని చేస్తేనే మండల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ అభివృద్ధికి పథకాలు ప్రవేశపెడతాయని వాటిని అమలు చేసే బాధ్యత ప్రభుత్వ అధికారులపైనే ఉంటుందన్నారు. అధికారులు తమ విధులు సక్రమంగా చేయకపోతే ప్రభుత్వ ఫలాలు సామాన్య ప్రజలకు అందవన్నారు. మండలంలో విద్యుత్ అధికారుల పనితీరు సక్రమంగా లేదని, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తమ సమస్యలు విద్యుత్ అధికారుల దష్టికి తీసుకు వెళ్లిన వాటిని పట్టించు కోకపోవడం దారుణమన్నారు. విద్యుత్ అధికారులు తమ పనితీరు మార్చు కోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేసి మండల అభివద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మంజుల, ఎంపీడీవో అనిత, ఎంఈఓ రఘుపతి, ఎంపీ ఓ సురేష్, ఏపీవో మాధవి, పిఆర్ ఎఇ రాజయ్య, పలు శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోసోమవారం మండల కేంద్రంలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమమవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి, మహాదేవ పూర్, పలిమెల మండలాల జోన్ బాధ్యులు బి తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు సంవత్సరాల తరబడి పరిష్కరించకపోవడంతో దశల వారీ పోరాట కార్యక్రమాన్ని తీవ్రతరం చేస్తున్నామన్నారు. గతంలో పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని చెప్పి నేడు వారే సిపిఎస్‌ను అమలు చేస్తూ ఉద్యోగులకు శాపంగా మారారన్నారు. కొన్ని సంవత్సరాల నుండి ప్రమోషన్‌లు, బదిలీలు లేక అనేక ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. న్యాయస్థానంలో ఉన్న వివాదాన్ని పరిష్కరింపజేసి ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ గడువు ముగిసినప్పటికీ మరల పీఆర్సీ కమిటీని నియమించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. వెంటనే పి ఆర్‌సి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. జీవో 317 అమలు అనంతరం బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌస్ బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ జీవో కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులు ఉద్యోగులను వారి సొంత జిల్లాలు జోన్లకు బదిలీ చేయాలన్నారు. తదితర సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలన్నారు. పాఠశాల విద్యాశాఖ, మోడల్ స్కూల్స్ కేజీబీవీ పాఠశాలలు, గిరిజన సంక్షేమ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అందులో పనిచేస్తున్న ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. పర్యవేక్షణ అధికారుల ఖాళీల్లో పదోన్నతుల ద్వారా రెగ్యులర్ నియామకాలు చేపట్టి సమస్యలన్నింటిని పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ ఏ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అక్టోబర్ లో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలనిబ విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు ఆవిష్కరించారు. పలిమెల, మహదేవ్ పూర్ మండలాలలో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పాఠశాలల్లో ఉన్న ఖాళీలను బర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సర్దుబాటు చేసినప్పటికీ ఇప్పటికీ అనేక ప్రాథమిక,ఉన్నత పాఠశాల ల్లో ఖాళీలు ఉన్నాయి అని వెంటనే విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లుఎం. మధు, సారంగపాణి సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు

డిగ్రీ ఫలితాలలో 'సువిద్య కళాశాల' ప్రభంజనం

వరుసగా మూడవసారి యూనివర్సిటీ టాప్ ర్యాంక్

నవతెలంగాణ-చిట్యాల

కాకతీయ యూనివర్సిటీ సోమవారం ప్రకటించిన డిగ్రీ ఫైనల్ ఇయర్ 6 వ సెమిస్టర్ ఫలితాలలో చిట్యాల మండల కేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కాకతీయ యూనివర్సిటీలో టాప్ ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కందికొండ రాజు తెలిపారు. గత మూడు సంవత్సరాలనుండి వరుసగా టాప్ ర్యాంక్ సాధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొదటి స్థానంని కైవసం తీసుకుందన్నారు సువిద్య డిగ్రీ కళాశాలకి చెందిన విద్యార్థులు గాజుల సింధు (9.17), బరిభద్రుల త్రివేణి (9.15), ఉప్పుల సాత్విక (8.52) జిపిఎలతో యూనివర్సిటీ టాప్ గా నిలిచారు. ఒక మారుమూల ప్రాంతంలో స్థాపించిన డిగ్రీ కళాశాలలో వరుసగా మూడవ సారి యూనివర్సిటీ టాప్ వస్తు కళాశాల పేరుని యూనివర్సిటీ టాప్ లో నిలిపినందుకు విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కందికొండ రాజు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలనుండి ఉత్తమ ఫలితాలు సాధించడంలో కని విని ఎరుగని రీతిలో విద్యార్థులు బోధన చేస్తూ, విద్యార్థులకు కావాల్సిన పరిజ్ఞానంని ఎప్పటికప్పుడు అందిస్తూ ప్రతి విద్యార్థిపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వలన యూనివర్సిటీ టాప్ వస్తున్నామని తెలిపారు. ఇందుకు కృషి చేసిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఇంచార్జి నోముల వేణు, అధ్యాపకులు లోకేందర్ రెడ్డి, సంతోష్, ప్రీతం, సాంబయ్య, స్వాతి, ఝాన్సీ, మమతా, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



అట్టహాసంగా బీఆర్ఎస్ సంబరాలు..

నవతెలంగాణ-భూపాలపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డిని ప్రకటించినందుకు సోమవారం జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు నాయకులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. హనుమాన్ దేవాలయం నుండి రాజీవ్ గాంధీ, అంబేద్కర్ ,జయశంకర్ సెంటర్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో మరో మారు గండ్ర విజయ దుందుభి మారుమోగుతుందని, తామంతా వారి వెంటే ఎన్నికల సంగ్రామంలో సైనికులమై సాగుతామని అన్నారు. అత్యధిక మెజారిటీతో గండ్ర వెంకటరమణ రెడ్డిని గెలిపించు కుంటామని తెలిపారు. గండ్ర దంపతుల నాయకత్వంలో భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో ఎంతో ముందుకు సాగిందని అన్నారు. మన ఊరు మన రమణన్న కార్యక్రమం ద్వారా పల్లెనిద్ర చేసి ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరిస్తున్నారని అన్నారు. మరో మారు భూపాలపల్లి నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయాన్ని ప్రజలు అందిస్తారని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్లు కార్యకర్తలు గండ్ర యువసేన నాయకులు మహిళలు పాల్గొన్నారు.

గణపురం : భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర వెంకట రమణారెడ్డి పేరును అధికారికంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించగా గణపురం మండలంలో సంబరాలు జరుపుకున్నారు. చెల్పూర్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పోలుసాని లక్ష్మీనరసింహారావు. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. సర్పంచులు నడిపెల్లి మధుసూదన్ రావు, నారగాని దేవేందర్ గౌడ్, పొట్ల నగేష్, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్. చెన్నూరి రమాదేవి మధుకర్, సుధర్మ మలహల్‌రావు, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్, మోతే కరుణాకర్‌రెడ్డి, గుర్రం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

మల్హర్‌రావు : బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను సీఎం కేసీఆర్ విడుదల చేసిన సందర్భంగా మంథని నియోజక వర్గానికి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ను





మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సోమవారం సంబరాలు చేసుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్ సూర్య ప్రకాష్, రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తాజోద్దీన్,కొప్సన్ ఆయూబ్ ఖాన్, మాజీ ఎంపీపీ యాదండ్ల రామన్న యాదవ్,కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య,మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరనెని రాజేశ్వర్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : పుట్ట మధుకు ఎమ్మెల్యే టికెట్ రావడంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, బాణ సంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేసి అసెంబ్లీకి పంపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ శ్రీపతి బాపు, పార్టీ ప్రజా ప్రతినిదులు, మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహాముత్తారం : మంథని నియోజకవర్గంలో









బీఆర్ఎస్ టికెట్ పుట్ట మధుకే ప్రకటించడంతో సోమవారం మహాముత్తారం మండలంలో బీఆర్ఎస్ నాయకుల సంబరాలు అంబరాన్ని అంటాయి. పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ మండల శ్రేణులు తెలిపారు. మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, రైతు సమన్వయ కమిటీ మండల చైర్మన్ మార్కా రాముగౌడ్, బపార్టీ యువజన విభాగం అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, ఎంపిటిసి శ్రీపతి సురేష్ గౌడ్, కార్యదర్శి జాడి రాజబాబు, ఉపాధ్యక్షులు రాజబాబు, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జాడి రాజయ్య పాల్గొన్నారు.

టేకుమట్ల : భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ గండ్ర వెంకట రమణారెడ్డికి ప్రకటించి నందుకు మండల కేంద్రంలో సోమవారం బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయిలో అంబరాన్నంటిన సంబరాలు

నవతెలంగాణ-తాడ్వాయి

తొలి జాబితాలోనే సీఎం కేసీఆర్ బీఆర్ ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉద్యమ కుసుమం బడే నాగజ్యోతికి ప్రకటించినందుకు మండల శ్రేణులు, టపాసులు కాల్చుకు, సీట్లు పంపిణి చేసుకొని సంబరాలు నిర్వహించారు. నాగజ్యోతి తాడ్వాయి మండలానికి చెందిన ఆదివాసి బిడ్డ కావడంతో మండలంలో సంబరాలు ఆకాశాన్నంటాయి. సీఎం కేసీఆర్ కు బిఆర్‌ఎస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్య, ఆత్మ చైర్మన్ రమణయ్య, మాజీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య, నాయకులు సయ్యద్ హుస్సేన్ (వహెద్), బంగారి సాంబయ్య, ఆలేటి ఇంద్రారెడ్డి, బందెల తిరుపతి, మైపతి లక్ష్మి నరసయ్య, కొంకతి సత్యం, సల్లూరి లక్ష్మణ్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

లాటరీ ద్వారా 57 మద్యం షాపుల కేటాయింపు ఖరారు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో 57 మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రం లోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని డ్రా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూపాలపల్లి, ములుగు జిల్లాలలో ఉన్న 60 ఏ4 మద్యం షాపులకు 2068 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని, దరఖాస్తులు తక్కువ రావడం వలన 3 షాపులకు డ్రా వాయిదా వేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేసినట్టు తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వవంతు చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు జన్మనిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ పునర్జన్మనిచ్చారు

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు



తల్లిదండ్రులు జన్మనిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ పునర్జన్మనిచ్చారని, ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినిగా నా పేరు ప్రకటించిన సీఎం కెసీఆర్‌కు రుణపడి ఉంటానని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలోని ఓ మారుమూల పల్లె కాల్వపల్లి గ్రామంలో బడే నాగేశ్వర్‌రావు అలియాస్ ప్రభాకర్ అన్న - రాజేశ్వరికి జన్మించిన తనకు రాజకీయంగా పునర్జన్మనిచ్చిన సీఎం కేసీఆర్ కు పాదాభివందనాలు తెలిపారు. ఇంత చిన్న వయస్సులో నాపై నమ్మకంతో ఓ బృహత్తరమైన బాధ్యత తన భుజ స్కంధాలపై పెట్టారని, ములుగు నియోజకవర్గంలోని పార్టీ కుటుంబ సభ్యుల అండతో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై సీఎం కేసీఆర్‌కు గెలుపును కానుకగా అందిస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, సత్యవతి రాథోడ్ కు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కి, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్‌కు, ములుగు నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



బోనాలతో సెకండ్ ఏఎన్‌ఎంల వినూత్న నిరసన

నవతెలంగాణ- ములుగు

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా 6వ రోజు సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ సెంటర్‌లో సమ్మె శిబిరంలో బోనాలతో నిరసన తెలిపారు. బోనాలతో ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు, నేషనల్ హైవే పై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ఆరు రోజులుగా నడుస్తున్న ఈ సమ్మె వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సంబంధించిన కార్యక్రమాలు స్తంభించిన ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సెకండ్ ఏఎన్ఎంలందరినీ టెక్నికల్ ప్రాబ్లం లతో సంబంధం లేకుండా ఇప్పటివరకు 5900 మంది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వారందరికీ ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తయారుచేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పాయం సరోజన, ప్రధాన కార్యదర్శి కోడి సుజాత, స్వప్న, ధనలక్ష్మి, వీరలక్ష్మి, స్వర్ణలత, ఆదిలక్ష్మి, సుశీల, గున్నాల రాజకుమారి, లలిత, ముత్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

ఉమ్మడి మహాదేవపూర్ మండలం లింగాలగడ్డ గ్రామంలో సోమవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. జ్వరపీడితుల రక్త నమూనాలు సేకరించి తగిన మందులు పంపిణీ చేశారు.గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి పర్యటించి పరసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఏదేని అనారోగ్య సమస్యలు తలెత్తితే ఆరోగ్య సిబ్బందికి సమాచారమివ్వాలన్నారు. వైద్య సిబ్బంది,హెల్త్ సూపర్వైజర్ మాషూక్ అలీ,హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, చంద్ర మోహన్, ల్యాబ్ టెక్నీషియన్ నిర్మల, ఆశ సమ్మక్క, ఆశలు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లపై ఆధారాలతో సిద్ధం ?

ఎస్టీ,మైనార్టీ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1 ఉపరితలంలో ఇండ్లు కోల్పోయిన కాపురం గ్రామంలో స్థానికేతరులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి రాదని,బాధితులను భయాందోళనకు గురిచేసి తాము ఇప్పిస్తామని ఒక్కొక్క నిర్వాసితుని వద్ద రూ.1.20 లక్షల చొప్పున దాదాపు 60 మంది దగ్గర రూ.70 లక్షల వరకు మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావుతోపాటు తన అనుచరులు వసూల్ చేసింది నిజం కాదాని, తమ దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని, అవసరమైతే బాధితలతో బహిరంగంగా చెప్పించడానికి తాము సిద్ధమే గొనె నీవు నీ అనుచరులు సిద్ధమేనా అని కాంగ్రెస్ ఎస్టీ, మైనార్టీ నాయకులు అజ్మీరా భిక్షపతి,లకవత్ సవేందర్, మహ్మద్ కలిమ్ ప్రశ్నించారు. సోమవారం మండలంలో వారు విలేకరులతో మాట్లాడారు. తమ ఎంపీపీ మచ్చలేని నాయకుడని, బీఆర్ఎస్ నాయకులు ఎంపీపీపై అవాస్తావాలు మాట్లాడటం సరికాదని అన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజిలో అక్రమంగా లక్షలు సొమ్ము వసూలు చేసినట్లుగా నిరూపిస్తామని బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే సవాల్ స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా సమ్మయ్య, భూక్య రమేష్, అరవెండి మహేందర్,గుంటి రామచంద్రం, మల్లేష్,రజిత, మల్లారెడ్డి, మదుకర్, రాము పాల్గొన్నారు.

గండ్ర రమణారెడ్డి గెలుపు ఖాయం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య

నవతెలంగాణ-చిట్యాల

వచ్చే ఎన్నికలలో భూపాలపల్లి అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి మరోసారి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ చిట్యాల మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య అన్నారు. సోమవారం సీఎం కెసిఆర్ రాబోయే ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన సందర్భంగా భూపాలపల్లి సీట్ ని గండ్ర వెంకటరమణ రెడ్డికి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు చిట్యాల మండల కేంద్రం లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణి చేశారు. రాబోయే ఎన్నికలలో గండ్ర గెలుపునకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీ నాయకులు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల జిల్లా నాయకులు దావు వీరారెడ్డి, మెరుగు సంపత్, మడికొండ రవీందర్ రావు, పెరుమాండ్ల రవి, పువ్వాటి వెంకన్న, పాపి రెడ్డి, సిద్దంకి భాస్కర్,గణపతి,గుర్రపు తిరుపతి, రమణ చారి,కొల్గురి మొగిలి, నందు నాయక్,రాజేందర్, రమేష్, ప్రవీణ్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లారీ బైక్ ఢీ... ఒకరి మృతి

నవతెలంగాణ- కాటారం

భూపాలపల్లి జిల్లా కాటారం భూపాలపల్లి జాతీయ రహదారి 363 సి మేడిపల్లి గ్రామపంచాయతీ బస్వాపూర్ వద్ద బొగ్గు లారీ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు మహాముత్తారం మండలం పోలారం గ్రామపంచాయతీ లోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన బీసుల పోచయ్య గుర్తించారు. పోచయ్య భూపాలపల్లి ద్విచక్ర వాహనంపై నుండి ఊట్లపెల్లి కి వస్తున్న క్రమంలో తాడిచర్ల నుండి బొగ్గు లోడ్ తో చెల్పూర్ జెన్కో టిప్పర్ ఢీ కొనడంతో పోచయ్య మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి నష్టపరిహారం ఇవ్వాలని జాతీయ రహదారిపై కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు. కాగా పోచయ్య కు ముగ్గురు కూతుళ్లు, భార్య ఉన్నట్లు ఇటీవల పెద్ద కుమార్తె కు వివాహం జరి పించినట్లు తెలిసింది.

కార్మికుల సంక్షేమమే ఏఎమ్మార్ ధ్యేయం

కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏఎమ్మార్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల,కార్మికుల సంక్షేమమే కంపెనీ ధ్యేయమని ఆ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నారు.సోమవారం నాగుల పంచమి శ్రావణ శుక్లపంచమీ సందర్భంగా ఏఎమ్మార్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వారి సంక్షేమం కోసం మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సందర్శకులకు అన్నదానం చేశారు. ఏఎమ్మార్ మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి,కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పడిన రిజిస్టర్ కార్యాలయం లో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి తస్లీమాను సోమవారం గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే జానీ తదితరులున్నారు

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సవేందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన లకవత్ సవేందర్ నియమించినట్టు ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోరిక సమ్మయ్య సోమవారం పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు,రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు, జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా ఎస్టీ అధ్యక్షుడు సమ్మయ్య, ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేశ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజి రెడ్డి,ఎంపిపి మల్హర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బడితేల రాజయ్య లకు సవెందర్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. జిల్లా పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ జంగిడి శ్రీనివాస్, విద్యార్థి విభాగ అధ్యక్షులు కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ మల్లారెడ్డి, మహమ్మద్ కలిముద్దీన్, తెప్పెల రజిత రెడ్డి , ఎడ్ల రాము, అరవెండి మహేందర్, మల్లేష్, గుంటి రామచందర్ పాల్గొన్నారు.

కొటగుళ్లలో పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మొదటి సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను అర్చకులు నరేష్ ప్రారంభించారు. అనంతరం గణపేశ్వరునికి, నందీశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. నాగుల పంచమి పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చి నాగదేవుని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ ఏర్పాట్లు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ -మహాముత్తారం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మహముత్తారం మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎత్నారం గ్రామానికి చెందిన అసోదుల శ్రీకాంత్(30) యమున్‌పల్లి లోని కుటుంబీకుల ఇంటికెళ్లి వస్తుండగా నిమ్మగూడెం రోడ్డు మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు కింద పడి గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆయన భార్య ఘటనాస్థలికి చేరుకుని భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శ్రీకాంత్ మృతి చెందాడు. మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.

కడియం వర్గీయుల సంబరాలు



నవతెలంగాణ-వేలేరు

స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ టికెట్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి కేటాయించడంతో మండలకేంద్రం వేలేరులో ఆయన వర్గీయులు వేలేరు మాజీ సర్పంచ్ విజయపురి మల్లిఖార్జున్ నేతత్వంలో డీజే సౌండ్లు, డప్పుచప్పుళ్లు, బాణసంచా పేలుళ్లతో నృత్యాలతో అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్‌సెంటర్ మీదుగా భారీర్యాలీ నిర్వహించారు. మచ్చలేని నాయకుడు కడియం శ్రీహరికి బీఆర్ఎస్ టికెట్ కేటాయించనందుకు సిఎం కెసిఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులకు జేజేలు పలుకుతూ కడియం వర్ధిల్లాలని నినాదాలుచేసారు. కార్యక్రమంలో కమ్మరిపేట్ సర్పంచ్ జోడుముంతల రమేష్, శాలపల్లి ఉపసర్పంచ్ వెంకన్న, వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన మాడూరి యాకలక్ష్మీ కొంతకాలంగా గ్రామానికి చెందిన మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇస్తూ జీవనోపాధి పొందుతూ వుంది. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ గటిక సుష్మ సోమవారం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ద్వారా మూడు కుట్టుమిషన్లు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యులు మడూరి రాజు, జీడిగట్టయ్య సంస్థ మేనేజర్ ఎం.రమేష్, శ్రీనివాస్, మహేష్ గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

దాస్యంకు బీఆర్ఎస్ టికెట్‌తో మిన్నంటిన సంబరాలు



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌కు మళ్లీ పోటీచేసే అవకాశం కలిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి దాస్యం వినయ్ భాస్కర్ పేరు ఖరారు చేస్తూ ప్రకటించారు. నియోజకవర్గంలో దాస్యం వినయ్ భాస్కర్ అంకితభావంతో పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మళ్లీ పోటీచేసే అవకాశం వచ్చిన సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో, డివిజన్లలో బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుతూపండగ వాతావరణంలో కార్యకర్తలు మునిగితేలారు. సన్నిహితులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, మహిళా సంఘాలు, యువజన నాయకులు, అభిమానులు,వినయ్‌భాస్కర్ కి ఫోన్ చేయడంతో పాటు, ఫేస్ బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇన్స్టగ్రామ్‌లలో వివిధ రకాలుగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ రుణం తీసుకునే అవకాశాన్ని కల్పించిన గులాబీ దలపతి కెసిఆర్‌కి దాస్యం వినయ్ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

వాటర్ షెడ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామీణ అభివృద్ధి శాఖలో 2009 నుండి 2017వరకు వాటర్ షెడ్ అసిస్టెంట్లుగా పని చేసిన తమను కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా లేదా ఇతర ఏ శాఖలోనైనా సర్దుబాటు చేసి తమను ఆదుకోవాలని వాటర్ షెడ్‌అసిస్టెంట్ల యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగం లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో సోమవారం ఆయన మాట్లాడుతూ 2009 నుంచి 2017 వరకు 9 సంవత్సరాలు రూ.2వేల జీతంతో వెట్టి చాకిరి చేయించి 2017 తర్వాత టిఏ, పిఏ లను ఉపాధి హామీలో విలీనం చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా 1075 మంది ఉన్న తమను కూడా ఏదైనా శాఖలో సర్దుబాటు చేసి మకు మా కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

చిందుకళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా మూగయ్య



నవతెలంగాణ-కాజీపేట

చిందువృత్తి కళాకారుల సంఘం సమావేశాన్ని హరిత కాకతీయహోటల్ నందు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిందు హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గజవెల్లి గణపతి, రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు హాజరై హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా గడ్డం మూగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని చిందు కళాకారులకు అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం విశ్వనాథం, పశుపతి, లింగయ్య, సుదర్శన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు సన్మానం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొని సోమవారం పిన్న వారి వీధికి చెందిన వదిన పెళ్లి విశాలాక్ష్మి(85), అదే వీధికి చెందిన గుండు కాశినాదం (82), ఎస్వీ ఎన్ రోడ్డుకు చెందిన బి బి. రమణమ్మ(92)లను వారి స్వగృహాలకు వెళ్లి శాలువాతోఘనంగా సన్మానిస్తూ బిస్కెట్లు, పండ్లు,పాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పెద్దవారు ఉంటే పిల్లలకి చదువుతోపాటు సభ్యత సమాజంలో ఎలా బ్రతకాలి అనేది నేర్పిస్తారని ఇది నేటి తల్లిదండ్రులు తెలుసుకొని ముసలితనంలో ఉన్న తల్లిదండ్రులు భారం అని అనుకోకుండా తమ పిల్లల తో సమానంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, అశోక్, శ్రీనివాస్, విజయలక్ష్మి, లలిత, వృద్ధుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థిగా దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా దాస్యం వినయ్‌భాస్కర్ మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. సోమవారం ప్రగతి భవన్లో కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ తొలి జాబితా 115 మందిలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దాస్యం వినయ్ భాస్కర్‌కు మరోసారి చోటుదక్కింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేసి దాస్యం వినయ్‌భాస్కర్ ఇంతకుముందు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించాడు ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఐదవసారి పోటీ చేస్తున్నాడు ఈసారి ఎమ్మెల్యేగా గెలిస్తే రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

దొమ్మర కాలనీలో నిరుపయోగంగా ఉన్న బోరు

ఇబ్బందిపడుతున్న కాలనీవాసులు

పట్టించుకోని కార్పోరేషన్ అధికారులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధి 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి దొమ్మరి కాలనీలో గత కొంతకాలంగా చేతిపంపు నిరుపయోగంగా ఉంది. మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా చేసే తాగు నీరు సరిపోక నానా యాతనలు పడుతున్నారు. అట్టడుగువర్గ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికి క్షేత్రస్థాయిలో అధికారులు ఆ దిశగా పనిచేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్న అభిప్రాయలు వినిపిస్తున్నాయి. ఓ వైపు అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపులేనితనంతో కాలనీవాసులకు కష్టాలు తప్పడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. గత సంవత్సరకాలంగా కాలనీలో చేతిపంపు బోరు పనిచేయడం లేదని పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికి ఇప్పటి వరకు బోరు రిపేరు చేయించి కాలనీవాసులకు ఇబ్బందిలేకుండా చేయాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కార్పోరేషన్‌ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి హసన్‌పర్తి దొమ్మర కాలనీలో నిరుపయోగంగా ఉన్న బోరును రిపేరు చేయించి కాలనీ అందుబాటులోకి తీసుకువచ్చి న్యాయం చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో మహిళలతో ఖాళీబిందెలతో రహదారిపైకి ఎక్కాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈవిషయంపై అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

తాటివనంలో వైన్‌షాపుతో...

చిద్రమవుతున్న 'గీతన్న' బతుకులు



నవతెలంగాణ-ఖానాపురం

పూర్వకాలం నుండి తాటి చెట్టును కల్పవక్షంగా... తాటికల్లును దివ్య ఔషధంగా భావించి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎంతోఇష్టంగా సేవిస్తుంటారు. పలు రకాల విటమిన్‌లు, ఖనిజలవనాలు తాటికల్లులో సమృద్ధిగా ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తాయని పూర్వం నుండి ప్రజలు నమ్ముతున్నారు. శ్రమజీవులు సాయంత్రం వేళ తాటికల్లు మండువాల వద్ద చేరుకొని సరదాగా ముచ్చటిస్తూ తాటికల్లును సేవిస్తుంటారు. తాటికల్లుతో ప్రజల ఆరోగ్యంతో పాటు గౌడన్నల కుటుంబాల జీవనోపాధికి మేలు జరుగుతుంది. ఇది ఇంతకుముందు కాలం. కానీ వర్తమాన కాలంలో గల్లిగల్లీకి బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్నాయి. ఆబ్కారీశాఖ వారు వైన్ షాపును తాటివనాల సమీపంలో ఏర్పాటు చేయడానికి అనుమతించడంతో తాటివనంలో మద్యంఏరులై పారుతుంది. దానితోపాటు గ్రామస్తుల ఆరోగ్యం ఆస్పత్రిల పాలవుతుంది. మద్యం షాపు ఏర్పాటు చేయడంతో గౌడన్న బతుకులు శిథిలమైపోతున్నాయి. వివరాల్లోకి వెళితే మండలానికి మూడు వైన్‌షాపులు ఆబ్కారీ శాఖ ఏర్పాటు చేయగా రెండు మండల కేంద్రంలో ఉండగా మరొకటి అశోక్ నగర్.. అయోధ్యనగర్ మధ్యలో పాకాలవైన్స్ పేరుతో ఏర్పాటుచేశారు. పాకాల వైన్స్ కారణంగా గ్రామంలో నివసిస్తున్న 125 గౌడకుటుంబాలు కులవృత్తిని కోల్పోతున్నారు. వైన్‌షాపు అందుబాటులో ఉండడంతో గ్రామస్తులు, కల్లు ప్రియులు సైతం మద్యంవైపు మొక్కుచూపడంతో ఆరోగ్యానికి మేలు చేసి నురుగులు కక్కే తాటి చెట్టు పసరు గౌడన్న బతుకుల వలె అర్థరహితంగా మిగిలిపోయింది. మద్యాన్ని నియంత్రించే అధికారులు ప్రజల మేలును పక్కకు పెట్టి విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం, సరియైనది కాదని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు.

వైన్‌షాపును తొలగించాలని గౌడన్నల ఆవేదన

పర్యాటకులకు స్వాగత తోరణం వలె మద్యం షాపు....

చుట్టూ ఎతైనకొండలు... మధ్యలో నీరు.. ఎక్కడ చూసినా పచ్చదనం.. పచ్చని చెట్లపై పక్షుల రాగాలు... జలపాతాల జలజల తో పర్యాటకులను ఆకట్టుకునే పాకాల సరస్సుకు ఉమ్మడి జిల్లా నుండి మాత్రమే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి ప్రజలు పాకాల సరస్సు అందాలను వీక్షించడానికి వస్తుంటారు. పాకాల అందాలను ఆస్వాదించడమే కాకుండా స్థానికంగా దొరికే అరుదైన గిరిక తాళ్ల కల్లు సేవించడానికి మొగ్గు చూపుతారు. మెండుగా ఔషధ గుణాలు ఉండే కల్లును పిల్లల నుండి మొదలు పెద్దల వరకు సేవించి సంతప్తి చెందుతారు. అలాంటిది అయోధ్య నగర్‌చివర్లో ఏర్పాటు చేసిన పాకాల వైన్స్ పాకాల వీక్షించే పర్యాటకులకు స్వాగత తోరణంలాగా నిలుస్తున్నది.

పర్యాటకులు సైతం గిరిక తాటి కల్లును వదిలి ఇంగ్లీష్ మద్యం వైపే మొగ్గు చూపుతున్నారు. పాకాల అంటే గిరిక తాళ్ల కల్లు అనే ఆలోచన పర్యాటకులలో ఉండేది, కానీ పాకాలవైన్స్ కారణంగా పాకల చరిత్రను కూడా కాలరాస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గీత కార్మికుల ఆవేదన...

మండలంలోని అశోక్‌నగర్‌లో సుమారు 125 కుటుంబాలు గౌడ కులస్తులు ఉన్నారు. వారు కులవత్తిని నమ్ముకొని కల్లు గీత మీద ఆధారపడి బ్రతుకు బండిని లాగిస్తున్నారు. వారి పూర్వీకుల నుండి ఇప్పటివరకు ప్రతి ఒక్క కుటుంబంలో యువకులు, పెద్దలు కులవత్తిని నమ్ముకొని బ్రతుకుతున్నారు. పొద్దు పొడువకముందే గౌడ అన్నలకు ఫోన్‌కాల్ ద్వారా తమకల్లు మొత్తం బుకింగ్ చేసుకుని మొత్తం కల్లు అమ్ముకునే వారు. తద్వారా తమ కుటుంబ పోషణ సులువుగా ఉండేది. మద్యం షాపు, బెల్టుషాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేయడంలో సమయపాలన లేకుండా 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటుంది, తద్వారా గౌడన్నలకు కల్లు అమ్మడం భారంగా మారింది. పాకాల వైన్స్ ఏర్పాటు చేసిన నాటినుండి గౌడన్నల కల్లు అమ్ముడుపోక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సాయంత్రం వేళ జనకల సందడితో ఉండే కల్లు మండువాలు నేడు వెవెలబోతున్నాయి. తాటి చెట్ల తనువుపై మోగే మోకుచప్పుల్లు మూగబోయాయి. చిరునవ్వులు చిందించే గౌడన్న ముఖాలు చిన్నబోయాయి. ఇప్పటికైనా ఆబ్కారి అధికారులు చొరవచూపి అశోక్‌నగర్‌లో ఏర్పాటుచేసిన పాకాల వైన్స్ ని ఎత్తివేసి ప్రజలకు, గౌడ కులస్తులకు అండగా నిలవాలని మండల ప్రజలు ముక్తకంఠంగా వ్యక్తం చేస్తున్నారు.

వైన్ షాపును మరోచోటకు మార్చాలి : ఎల్ది శ్రీనివాస్, గౌడ సంఘ అధ్యక్షులు, అశోక్ నగర్



అయోధ్య నగర్, అశోక్ నగర్ గ్రామాల మధ్యలో ఏర్పాటు చేసిన పాకాల వైన్స్ గీత కార్మికుల కులవృత్తికి అడ్డుగా మారింది. మద్యం షాపు ఏర్పాటు చేసినప్పటి నుండి కల్లు అమ్ముడుపోక గీత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్లు మండువాలలో ఏర్పాటుచేసిన మద్యం షాపును నూతనంగా వచ్చే టెండర్లలో మరోచోటకు మార్చాలి.

వర్ధన్నపేటలో ఆరూరిని లక్ష మెజార్టీ తో గెలిపించుకుంటాం









నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అరూరి రమేష్ ను మళ్ళీ ముచ్చటగా మూడోసారి లక్ష మెజార్టీ తో గెలిపించు కుంటామని బిఆర్ఎస్ పర్వతగిరి నాయకులు ధీమా వ్యక్తంచేశారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ నుండి పోటీ చేస్తున్న అభర్తిగా అరూరి రమేష్ ను ప్రకటించిన సీఎం కేసీఆర్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే అరూరి రమేష్ కు బీఆర్ఎస్ టికెట్ కేటాయించడంతో మండలం లో సోమవారం బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు జరుపుకున్నారు.పర్వతగిరిలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. తదుపరి సీ ఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,సొసైటీ చైర్మన్ లు మనోజ్ కుమార్ గౌడ్, దేవేందర్ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు, ఎంపిటిసి మాడుగుల రాజు,సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల మధు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

55వ డివిజన్ భీమారంలో

హనుమకొండ చౌరస్తా : 55 డివిజన్ భీమారంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కి మూడోసారి టికెట్ ఇచ్చినందుకు 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భీమారం బస్టాండ్ లో పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చారు,మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యంగా ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలవబోతున్న ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్న కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 2023 సార్వత్రిక ఎన్నికల మొదటి జాబితాను ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేశారు ఈ జాబితాలో మరోసారి కేసీఆర్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో వర్ధన్నపేట శాసనసభ టిక్కెట్ ఆరూరి రమేష్‌కు టికెట్టు ఖరారు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

కార్యక్రమంలో 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, జిల్లా రైతుబంధు సభ్యులు విక్టరీ బాబు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎర్రగట్టు గుట్ట చైర్మన్ లక్ష్మణ్, గోవర్ధను, యూత్ అధ్యక్షుడు సాయి, పోగుల రమేష్, సంగాల చిన్న, రవీందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

14వ డివిజన్‌లో....

కాశిబుగ్గ : వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థిగా మరోసారి ఆరూరి రమేష్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల సోమవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాలాజీ నగర్ జంక్షన్, ఎస్సార్ నగర్‌లలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం నుండి ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, మహిళా అధ్యక్షురాలు మాధవి, జిల్లా నాయకులు గంద్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, వివిధ శాఖల అధ్యక్షులు పసులాది మల్లయ్య, ఈర్ల రాజేందర్, రాపర్తి శ్రీనివాస్, బాబు, సీనియర్ నాయకులు పత్రి సుభాష్, కొత్తపల్లి యాదగిరి, రాజ పోశాలు, స్టాలిన్, గోవింద్, అజాం, అఫ్జల్, పిట్ట నగేష్, కట్ల నాగరాజు, ఈర్ల రాజు, చోటు, విజయ, సమ్మక్క, సతీష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మడికొండలో గులాబీ శ్రేణుల సంబరాలు

కాజీపేట : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మడికొండ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్ కి కతజ్ఞతలు తెలుపుతూ టిఆర్ఎస్ నాయకులు సోమవారం సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, 46 వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ హాజరై టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి మాట్లాడుతూ మూడవసారి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ ని ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరి తరపున కతజ్ఞతలు తెలపడం జరుగుతుందన్నారు. 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పై ఉన్న నమ్మకంతో మరోసారి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించడం, వర్ధన్నపేట నియోజకవర్గ అభివద్ధికి శుభసూచికమన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు దువ్వ శ్రీకాంత్, బొల్లికొండ వినోద్ కుమార్, మెరుగు రమేష్, మడికొండ వడ్డెర సంఘం అధ్యక్షులు పల్లపు యాదగిరి, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, పట్టణ శాఖ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్, నాయకులు కొలిపాక కుమార్ బాబు, పల్లపు కుమార్ రాజ్, రాసమల్ల వెంకటస్వామి, వస్కుల దేవేందర్, అల్లం శ్రీనివాస్, తూర్పాటి అబ్బుసాయిల్, రాసమల్ల రాజు, నమింఢ్ల స్వామి,కడమంచి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు జరుపుకుంటున్న నాయకులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్నపనేని నరేందర్‌కు సీఎం సీఆర్ఆర్ మరోసారి అవకాశం కల్పించడంతో 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ యెలుగం లీలావతి సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి కోండ లక్ష్మణ్ బాపుజీ జంక్షన్ ఎదుట బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ యెలుగం రవిరాజు, చిప్ప వెంకటేశ్వర్లు, ఏల్చుల సునీల్ యాదవ్, భాషకర్ల హరిక్రిష్ణ, లక్కర్స్ మోగిళి తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గలో ....

కాశిబుగ్గ : ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో వరంగల్ తూర్పు నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి నన్నపునేని నరేందర్‌కు అవకాశం కల్పించడం పట్ల 19,20వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కాశిబుగ్గ జంక్షన్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా నాయకులు భారీ ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని, బ్యాండ్ భజాలతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, ఆర్టిఏ సభ్యుడు గోరంటాల మనోహర్ డివిజన్ అధ్యక్షులు ఇగ్బాల్, ఈటల ఉమా మహేందర్, సీనియర్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, నూకల రాణి, కంచ సంపత్ పాల్గొన్నారు.

నాయకత్వ లేమితో అంతరించిపోయిన ప్రతిపక్షాలు

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు ప్రజల ఆదరణ, నాయక త్వం లేక అంతరించిపోయా యని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో పరకాల నియోజకవర్గ బిజెపి సీనియర్‌నేత కో కన్వీనర్ జిన్నా రామకష్ణారెడ్డి గులాబీతీర్థంపుచ్చుకోగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ఎరుగని బిజెపి,కాంగ్రెస్ పార్టీలకి సరైన నాయకులు లేక విలవిల లాడుతున్నారని అన్నారు. అభివృద్ధి నిరోధక పార్టీ బిజెపికి కార్యకర్తలేరని ఎమ్మెల్యే ధర్మారెడ్డివిమర్శించారు. తెలంగాణరాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ సముచితస్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. అనంతరం మున్నూరుకాపు సంఘ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి 5 లక్షల సిడిఎఫ్ నిధులను ఎమ్మెల్యే ధర్మారెడ్డి మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు వంగాల భగవాన్ రెడ్డి,వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, మార్కెట్ డైరెక్టర్ భాషబోయిన పైడి,వార్డు సభ్యులు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి,భాష బోయిన సదానందం,అంకుస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దైవానుగ్రహం ఉంటేనే అన్ని రంగాల్లో రాణిస్తారు

దేవాలయాలను అభివృద్ధి చేసుకుంటేనే ఆ గ్రామంలో ప్రజలందరూ పాడి పంటలు సుఖసంతోషాలతో అన్ని రంగాలలో రాణిస్తారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలో పోచమ్మ తల్లి, శివాలయ దేవాలయాల నూతన దర్వాజ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ ఏ గ్రామంలో అయితే ప్రజలు భక్తి భావంతో పూజలు చేస్తారో దైవానుగ్రహంతో ఆ గ్రామంలో పాడిపంటలు,సుఖ శాంతులతో ఆనందంగా జీవిస్తారని అన్నారు.గ్రామాలలో దేవాలయాల అభివద్ధికి తనవంతు ఆర్థిక సహాయం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ డైరెక్టర్లు నిమ్మగడ్డ వెంకటేశ్వ ర్లు, కంది శ్రీనివాస్, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, జడ్పీటిసి కక్కేర్ల రాధిక రాజు,బిఆర్ఎస్ మండలప్రధాన కార్యదర్శిబొల్లోజు కుమారస్వామి,మాజీ ఏఎంసీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, సర్పంచ్ బోళ్ల నరేష్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శరణ్య హాస్పిటల్ 18వ వార్షికోత్సవం





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నయీంనగర్ లోని శ్రీ శరణ్య హాస్పటల్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ శరణ్య హాస్పటల్ నిర్వహకులు డాక్టర్ కె.నాగార్జున రెడ్డి ఎండి, డాక్టర్ కే.ప్రశాంత ఎంబీబీఎస్ డీజీవో స్త్రీల వైద్య నిపుణులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా హాస్పిటల్ 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లా ప్రజలకు మా శరణ్య హాస్పిటల్ ఎంతో సుపరిచితం గత 18 ఏళ్లుగా మా దగ్గరికి వచ్చే పేషెంట్స్‌కు ఎంతో సర్వీస్‌అందిస్తున్న, మా దగ్గరికి ఎంతో మంది నిరుపేద కుటుంబానికి చెందిన వారు పేషంట్స్ వస్తుంటారు. అలాంటి వారికి మేము ఎంతగానో సేవలందించామని మా హాస్పిటల్‌లో ముఖ్యంగా 24 సర్వీస్ ఉంటుందన్నారు. గైనకాలజిస్ట్, స్త్రీల సంబంధిత వ్యాధులు, జనరల్ మెడిసిన్ జనరల్ సర్జరీ, లాపోస్కోపీ సర్జరీ , ఆర్థోపెడిక్,యూరాలజీ క్రిటికల్,అన్ని రకాల సీరియస్ జనరలమెడిసిన్, డెలివరీ కేసులు, హై రిస్క్ డెలివరీ కేసులు, సర్జరీ ఆర్థోపెడిక్ కేసులు తీసుకోబడును, ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీములు వర్తిస్తాయన్నారు.

వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలి



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేలేరు మండలంలోని వేలేరు,మల్లికుదుర్ల,సోడసపల్లి కన్నారం,గుండ్ల సాగర్, పీచర,తదితర ప్రభుత్వ ఉన్నత ,ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశాలలో ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ జూన్ 31తో గత పిఆర్‌సీ సమయం ముగిసినందున ప్రభుత్వం వెంటనే జులై 1 నుండి రావలసిన నూతన వేతన సవరణ స్కేల్స్ కోసం ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్‌ను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భతిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు టి. హరికష్ణ ,జిల్లా కార్యదర్శి చక్రు నాయక్ ,వేలేరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంటె సదయ్య , భూక్యా సారయ్య , హరిలాల్ , తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాగా

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపు నేని నరేందర్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున వరంగల్ తూర్పు శాసనసభ నియోజక వర్గ శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈయన 2016 మార్చి 15 నుంచి 2018 డిసెంబర్ 24 వరకు వరంగల్ మహానగరపాలక సంస్థ మేయర్ గా పనిచేశాడు. నరేందర్ 1972 ఆగస్టు 5న నరసింహమూర్తి కాంతం దంపతులకు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్లో జన్మించాడు. ఇంటర్మీడియట్ వరకు చదివాడు వ్యక్తిగత జీవితం నరేందర్ కు మేహర్ వాణి తో వివాహం జరిగింది వారికి ఇద్దరు కుమారులు లోకేష్ పటేల్, మనుప్రిత్ ప టేల్ ఉన్నారు రాజకీయ విశేషాలు 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై పోటీ చేసి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వద్దిరాజు రవిచంద్రపై 28 782 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.

రాజకీయ జీవితం 1995 తెలుగుదేశం పార్టీలో చేరాడు. కల్పలత సూపర్ బజార్ డైరెక్టర్ గా ఎన్నిక, 1997లో టిడిపి డివిజన్ కార్యదర్శి, డివిజన్ అధ్యక్షుడు, 2004లో టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు, 2005లో గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికయ్యాడు. 2008లో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు, 2009లో టిఆర్ఎస్ పార్టీలో చేరాడు.

2010 ఆర్టిసి నేషనల్ మజ్దూర్ యూనియన్ నగర అధ్యక్షుడు, 2011లో ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు, 2012లో తెలంగాణ మజ్దూర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు, 2014లో టిఆర్ఎస్ గ్రేటర్ అధ్యక్షుడు, 2016లో వరంగల్ మేయర్, 2018లో వరంగల్ తూర్పు శాసనసభ నియోజకవర్గ శాసనసభ్యుడిగా గెలిచాడు.

ప్రతిభకు వైకల్యం అవరోధం కాకూడదు

ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్

నవతెలంగాణ - ములుగు

ప్రతిభకు వైకల్యం అవరోధం కాకూడదని ఎంపీపీ శ్రీమతి గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఏఎల్ఐఎంసిఓ సంస్థ, పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం సంయుక్తంగా నిర్వహించబడినటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల వైకల్యాలను అధిగమించడానికి కత్రిమ ఉపకరణాలు అందించడం సంతోష దాయకమని, వారికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని వారు అన్నారు. అదేవిధంగా పిల్లలు చాలామంది ప్రతిభ కలిగి ఉంటారని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి ప్రతిభ ఏ రంగంలో ఉందో గుర్తించి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించి సమాజంలో ఉన్నతులుగా నిలబెట్టడానికి ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం విశిష్ట అతిథి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు చాలా మంది ఉన్నత స్థానాలను అధిరోహించిన వారు ఉన్నారని, వారిలో కొంతమంది ఐఏఎస్‌లు కూడా ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని పరికరాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రభుత్వం కూడా దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు, వయోజనులకు వికలాంగ పెన్షన్లు కూడా అందిస్తున్నాయని అర్హులందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం సమగ్ర శిక్ష విలీన విద్య కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష, ఏఎల్ఐఎంసిఓ సంయుక్తంగా గత సంవత్సరం నవంబర్ 9న విద్యార్థుల వైకల్యం అవసరమైన పరికరాల నిర్ధారణ శిబిరం జరిగిందని అన్నారు. వాటిలో అర్హులైన 104 మంది విద్యార్థులకు రూపాయలు 9,25,792 విలువగల 177ఉపకరణాలు అందించామన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో చదువుతున్నటువంటి వికలాంగ విద్యార్థులందరికీ ఎస్కార్ట్ అలవెన్స్, ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, ఆర్షం రాజు, ఎంపీడీవో ఇక్బాల్, మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, సంస్థ ప్రతినిధులు అన్వేష్, ప్రశాంత్, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ డి.వేణుగోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (36) దరఖాస్తులు రాగా, అందులో (18) రెవెన్యూ, (2) పెన్షన్, (2) 2బిహెచ్‌కే, (14) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రసూన రాణి, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డి డబ్ల్యు ఓ ప్రేమలత, డిసిఎస్ఓ అరవింద్ రెడ్డి, డిఎం డిసిఎస్ఓ రాములు, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వరరావు, డిపిఓ వెంకయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ్ భాస్కర్, చీఫ్ ప్లానింగ్ అధికారిప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తూల రవి, ఏటిడిఓ దేశిరాం, జిల్లా వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చైతన్య యువజన సంఘం ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఏటూరునాగారం మండలంలోని గుత్తి కోయలు నివసిస్తున్న రాయబంధం గ్రామంలో ఇటీవల విషజ్వరం బారిన పడి సోడి అమత అనే బాలిక మతి చెందింది. బాలిక కుటుంబ సభ్యులు కూడా విష జ్వరాల బారిన పడి చికిత్స పొందుతున్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఏటూరునాగారం చైతన్య యువజన సంఘం సభ్యులు ముందుకు వచ్చారు. బాధితురాలి తండ్రి సోడి రమేష్‌కు సోమవారం మండల కేంద్రంలో రూ.16వేల నగదును అందజేశారు. అలాగే అమత సోదరుడు సోడి సురేష్ కూడా జ్వరంతో బాధపడుతూ ఉండగా వైద్య ఖర్చుల కోసం ఈ నగదును ఉపయోగించుకోవాలని చైతన్య యువజన సంఘం సభ్యుడు అజహర్ తెలిపారు. కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, కత్తెర శ్రీనివాస్, అలువాల శ్రీనివాస్, కాళ్ల రామకృష్ణ, సులేమాన్, ప్రశాంత్, రఘు పాల్గొన్నారు.

2023 ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

డీఈవో జి.పాణిని

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలోని ప్రభుత్వ, లోకాల్ బాడీ, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేయుచున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎల్ఎఫ్హెచ్ఎం, ఎస్జిటి, పిఇటి, పిడి, భాషా పండితులు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల్లో పని చేస్తున్న బోధనా సిబ్బంది నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు - 2023 సంవత్సరానికి గాను దరఖాస్తులను స్వీకరించుచున్నట్లు సోమవారం జిల్లా విద్యా శాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతకలిగిన ఉపాధ్యాయులు సంబంధిత నమూనాలో ఆగష్టు 28లోగా సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పూర్తి ప్రొఫైల్ దరఖాస్తులు అందించవలెనని అన్నారు. ప్రధానోపాధ్యాయులు 15 సంవత్సరం బోధన అనుభవం, ఉపాధ్యాయులకు 10 సంవత్సరాల బోధన అనుభవం ఉండాలనీ, 2019-20, 2020-2021, 2021-22, విద్యాసంవత్సర కాలంలో ఉపాద్యాయులు నిర్వహించిన కార్యక్రమాలు జతపరిచి సమర్పించగలరని ఆయన తెలిపారు.

బీజేపితోనే అవినీతిలేని సుస్థిర పాలన

బీజేపీ ఎమ్మెల్యే బుధాన ముర్ము - డోర్నకల్‌లో కాషాయ జెండా ఎగరవేస్తాం

డోర్నకల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు బానోత్ ప్రభాస్ నాయక్

నవతెలంగాణ-నరసింహులపేట (దంతాలపల్లి)

రాబోయే రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని నియోజకవర్గ పరిశీలకుడు, ఒరిస్సా బిజెపి ఎమ్మెల్యే భూడాన్ ముర్ము ఆశాభవం వ్యక్తం చేశారు. సోమవారం దంతాలపల్లి మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గ నాయకులు భానోత్ ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవినీతిలేని సుస్థిర పాలన అందిస్తామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిప్రజలకు నీతివంతమైన పాలన అందిస్తున్నట్లు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం మండలంలోని పెద్దముప్పారం "అమ్మఒడి అనాథ ఆశ్రమంలో" వద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ కేంద్ర కమిటీ ఆదేశానుసారం డోర్నకల్ నియోజకవర్గంలోని ఊరూరా తన పర్యటన వారం రోజుల పాటు కొనసాగుతుందన్నారు. బీజేపీ శ్రేణులు పార్టీ క్రమ శిక్షణకు కట్టుబడి పని చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకురాలు దేవిక నాయక్, నర్సింహులపేట జడ్పిటిసి సంగీత, భాజపా నాయకులు బుల్లెట్ కష్ణ, ప్రభాస్, మండల ప్రధాన కార్యదర్శి దుండి మురళి, అల్లం సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ చెప్పింది మెల్లగా పొమ్మని.....!

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఇటీవలి కాలంలో కొందరు యువకులు మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహన నడుపుతూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. మండల కేంద్రానికి చెందిన ఎస్ శివకుమార్ ప్రమాదాల నివారణకు తన తల్లి చెప్పిన మాటలను పాటిస్తున్నారు. తన ద్విచక్ర వాహనం వెనుక 'అమ్మ చెప్పింది.. మెల్లగా వెళ్ళమని' అనే అక్షరాలు ముద్రించిన స్టిక్కర్ను అతికించుకున్నారు. ఇది అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా నవతెలంగాణతో శివకుమార్ మాట్లాడారు. ఇటీవల తరచూ జరుగుతున్న ద్విచక్ర వాహనాల ప్రమాదాలను గమనించిన తన తల్లి లలిత.. తనకు జాగ్రత్తగా వెళ్ళు నాన్న... అని చెబుతుందన్నారు. ఆ జాగ్రత్తతోనే తన ద్విచక్ర వాహనానికి ముద్రించిన స్టిక్కర్ను అతికించుకున్నానని తెలిపారు.

నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి

తెలంగాణ కళ్యాణ కట్టల రాష్ట్ర అధ్యక్షులు అన్నం మోహన్ కుమార్

నవతెలంగాణ-ములుగు



నాయి బ్రాహ్మణులకు అసెంబ్లీ ఎలక్షన్లలో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని తెలంగాణ కళ్యాణ కట్టల రాష్ట్ర అధ్యక్షులు అన్నం మోహన్ కుమార్ రాజకీయ పార్టీలను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు నాయి బ్రాహ్మణులను ఉపయోగించుకోవడం తప్పితే వారికి రాజకీయంగా అవకాశం కల్పించడం లేదని, అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించే క్రమంలో నాయి బ్రాహ్మణులను మరువ వద్దని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటినుండి నాయి బ్రాహ్మణులకు అసెంబ్లీ ఎలక్షన్లలో పోటీ చేసే అవకాశం ఇప్పటివరకు కల్పించలేదని, కనీసం ఈసారైనా జరగబోయే అసెంబ్లీ ఎలక్షన్లలో రాజకీయ పార్టీలు అన్నీ కూడా మా నాయి బ్రాహ్మణులను గుర్తించి అవకాశాలు కల్పించాలన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రంలో మా నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదిగి వారు ప్రజలకు చేస్తున్నటువంటి సేవలనైనా గుర్తించి సేవారంగం నుండి రాజకీయంలోకి వస్తే ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతారో ఏ విధంగా అభివద్ధి కార్యక్రమాలు చేస్తారో ఇప్పటికే ఇతర రాష్ట్రాలలో మా నాయి బ్రాహ్మణ రాజకీయ నాయకులు నిరూపిస్తున్నారని మా నాయిబ్రాహ్మనులను చూసైనా మాకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు కూడా అవకాశం కల్పించాలని కోరారు.